కంజీ
ధర్మవ
బెంగుళూ
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ

Regd No. M 1118

ఆంధ్రపత్రిక

సంపుటం 47 సంచిక 307

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

కుష్ఠు సమస్త చర్మ వ్యాధులకు
బొల్లి మొదటి నెలలో 40% నివారణ!!! 10% నివారణ!!
మా లెప్రసిన్ అమోఘ ఔషధము!!!
వివరములకు గ్రంథరఘురామ గుప్త
అమర జ్యోతి పాడక్ట్స్ మార్కాపురం కర్నూలు జిల్లా

30/287

శనివారం 11-2-1961 xxx THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

లుముంబా హత్యనుకప్పిపుచ్చడానికి కటాంగా అధికార్లపన్నాగం

పరారీ ఉదంతంపై భారత్ సహా పదిరాజ్యాల తీవ్ర ఆందోళన

హామర్షెల్డ్‌కు సంయుక్తంగా లేఖ: లుముంబా జాడతెలపమని దయాళ్‌కు కార్యదర్శి ఆదేశం

సమితి కార్యాలయం, ఫిబ్రవరి 11: శ్రీ లుముంబాను చంపివేసి, ఆ చావుకబురును చల్లగా బయటపెట్టటానికే, ముందు ఆయన తప్పించుకుపోయినట్లు ప్రకటించి వుంటారని పదిదేశాల ప్రతినిధులు నిన్న సమితి ప్రధాన కార్యదర్శికి తమ ఆందోళనను వెల్లడించారు.

శ్రీ లుముంబా నిజంగా చంపివేయబడినట్లయితే కాంగోలో అతి విషమ పరిణామాలు కల్గుతాయనీ, సమితి భద్రతా కార్యక్రమానికే విఘ్నం కలగవచ్చునని కూడా వారు హెచ్చరించారు.

మీరుపంపిన సమస్టి లేఖను, సమితి ప్రధాన కార్యదర్శి భద్రతా మండలి పత్రంగా అన్నిదేశాల ప్రతినిధులకూ అందచేశారు: దీనిపై చేపట్టవలసిన దేశాలు: శ్రీ లంకా, ఘనా, గినీ, భారత్, ఇండొనీషియా, లిబియా, మొరాక్కో, పాక్స్‌అరబ్బు రిపబ్లిక్, యుగోస్లావియా.

ఈ పత్రాన్ని అన్ని దేశాలవారికీ అందచేస్తూ, ఇది తమకు అందక పూర్వమే తాము శ్రీ లుముంబా జాడ గురించి తెలుపవలసిందిగా కాంగోలోని తమ ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్‌ను కోరినట్లు శ్రీ హామర్ షెల్డ్ తెలియజేశారు.

గుంటలో తలక్రిందై పడివున్న కారు

పారిపోయిన లుముంబా ప్రభృతుల జాడ కనిపెట్టే ప్రయత్నంలో, కోలెజీ నాయావ్యాన 150 కి లో మీటర్ల దూరంలో ఒక స్టేషన్ కారు ఒక గుంటలో తలక్రిందై పడి వుండటం కనిపించిందనీ, లుముంబా ప్రభృతులు ప్రయాణించిన కారు అదే అయివుంటుందనే వుద్దేశంతో వారికోసం ఆ పరిసరాలను గాలించటం మొదలెట్టిందనీ కటంగా అధికారులు ప్రకటించారు.

కటాంగా అంతరంగిక మంత్రి గోడెఫ్రాయిడ్ ముసోంగో లుముంబా ప్రభృతులు పారిపోవటం ఏపరిస్థితులలో జ్యూమయిందో దర్యాప్తు చేయటానికి, వారిని వుంటికోటకు ఇవ్వాళే వెళ్ళనున్నారు.

ఉరి తీశారనటానికి ఆధారం లేదట

లుముంబాను కటాంగాలోని ఒక జైలులో ఉరితీసి వుంటారనేందుకు తగ్గ ఆధారమేమీ బెల్జియం విదేశాంగ, అర్థికా వ్యవహార లమంత్రిత్వ శాఖకు కనిపించలేదని ప్రధానమంత్రి ప్రతినిధి విన్నరాత్రి అన్నారు. శ్రీ లుముంబాను చంపివేశారని పాక్కాన పుకార్లను పురస్కరించుకొని వారి విషయం చెప్పారు. ప్రధాని ప్రస్తుతం పారిస్‌లో వున్నారు. నిన్న అక్కడికి బెల్జియం విదేశాంగమంత్రి పారిస్ వెళ్ళటానికి ముందు, లుముంబాను చంపివేశారన్న పుకార్లగురించి బెల్జియం ప్రభుత్వానికేమీ తెలియదనీ అదంతా కటాంగా ప్రభుత్వానికే సంబంధించిన విషయమనీ తమకట్టి ప్రమేయంలేదనీ అన్నారు.

లుముంబా కివూ రాజధాని చేరారా?

బెల్‌గ్రేడ్, ఫిబ్రవరి 11: కటాంగాలో నిర్బంధంనుంచి తప్పించుకొన్న శ్రీ లుముంబా కివూ రాష్ట్రానికి ఖ్యాతిపట్టమైన బుకావా పేరాంనియోగోస్లావియా అధికార వార్తా 'పత్రిక' 'టాన్జా' గత రాత్రి ప్రకటించింది.

అనధికారంగానే అయినప్పటికీ విశ్వసనీయ వర్గాలద్వారా ఈవిషయం తమకు తెలిసినట్లు ఈ పత్రిక లియొపాల్డ్‌విల్లి విలేఖరి వ్రాశాడట.

లుముంబా పరారీ

శ్రీ లుముంబా, ఆయన అనుచరులూ ఈ కేంద్రంనుండి తప్పించుకొని పారిపోయారని నేడు కటాంగా అధికారులు ప్రకటించారు.

గతంలో లియొపాల్డ్ విల్లి సమీపంలోని థిస్ విల్లి కారాగృహంలో బంధితులై ఉన్న శ్రీ లుముంబానూ ఆయన అనుచరులు శ్రీ జోసెఫ్ ఒకిటో, శ్రీ మావ్ రిసెమొపోలోలను ఇంతకుముందు కాంగో అధికారులు కటాంగాకు పంపి ఉన్నారు. శ్రీ లుముంబాను, ఒకిటో, మొపోలోలను కటాంగా అధికారులు ఒక పొలంలో ఉన్న నిర్బంధ కేంద్రంలో ఉంచారు.

శ్రీ లుముంబా ప్రభృతులు తమను కాపలా కాస్తున్న ఇద్దరు సెంట్రీలనూ గాయాలు తగిలేటట్లుగా మోది తాళ్ళతో బంధించి బందిఖానానుండి అర్ధరాత్రి సమయాన బయటపడ్డారు. ఆతరువాత కారాగారం బయటనే తమకొరకు వేచిఉన్న కారును అధిరోహించి పారిపోయారు.

శ్రీ లుముంబా తన అనుచరులతో సహా పరారైనపిదప కారాగృహంలోని రెండు రైఫిళ్ళు కనిపించటం లేదని కనుగొన్నారు. అంతేకాకుండా ఒక పోలీసు కారుకూడా అదృశ్యమైందని ప్రకటనలో తెలియజేయబడింది. ఈ కారును పారిపోయినవారే దొంగిలించిఉంటారని కూడా ఈ ప్రకటన వెల్లడించింది. "ఈ కారులో 100 కిలోమీటర్ల దూరం పోవటానికి తగినంత గ్యాసోలైన్ ఉంది. అంతేకాక పరారైనవారు తమతోగెండు రైఫిళ్ళను తీసుకొని వెళ్ళారు. వారిని కనుగొనటం సంభవిస్తే ఆ రైఫిళ్ళను ప్రయోగించగలరు. నిర్బంధ కేంద్రం మటుపక్కల అన్వేషణ సాగుతున్నది" అనికూడా ఈ ప్రకటన తెలియజేసింది.

కటాంగా దేశీయ వ్యవహారాలశాఖా మంత్రి గోడెఫ్రాయిడ్ ముసుంగో నేడు గ్రీన్విచ్ కాలమానం ప్రకారం ఉదయం 10 గంటలకు (భారతి కాలమానం ప్రకారం సాయంత్రం 3-30 గంటలకు) ఒక ప్రకటన చేస్తూ పరారైన ముగ్గురి కొరకు విమానాలలో కూడా అన్వేషణ జరుగుతున్నదని అన్నారు.

శ్రీ లుముంబా ప్రభృతులు పరారైన తరువాత కటాంగా ప్రభుత్వం అత్యవసర సమావేశం జరిపి శ్రీ లుముంబాను పట్టుకోవటానికి సాయపడిన ఎవరికైనా 6000 డాలర్ల బహుమానం ఇవ్వాలనీ, శ్రీ మొపోలో, శ్రీ ఒకిటోలను పట్టుకోవటంలో సహాయపడినవారికి వెయ్యేసి గూపాయలు ఇవ్వాలనీ నిర్ణయించినట్లు శ్రీ ముణంగో తమ ప్రకటనలో తెలియచేశారు.

శ్రీ లుముంబా ప్రభృతులను కటాకాకు దక్షిణాన ఉన్న కోల్వేజీడిలోలో రైలు గోడ్డు సమీపాన వ్యవసాయక్షేత్రంలో గల నిర్బంధ కేంద్రంలో ఉంచారు. ఈ కేంద్రంనుండే వారు గతరాత్రి పారిపోయారు. ఈ కేంద్రం పొగ్బ్రీగ్ వలస అయిన అంగోలాకు దాదాపు 60 మైళ్ళ దూరంలో ఉంది.

సింగరేణి గనులలో ఒక భాగం మూసివేత

కొత్తగూడెం, ఫిబ్రవరి 10: ఉత్పత్తిచేసిన బొగ్గును ఎక్కడ నిల్వచేసుకోవాలో తెలియని పరిస్థితుల్లో సింగరేణి గనుల పాలకవర్గంవారు 5 వ నంబరు గనిలోని మిషన్ మైనింగ్ సెక్షన్‌ను మూసివేశారు. ఇలా మూసివేయడంతో రోజుకు 500 టన్నుల బొగ్గు ఉత్పత్తి ఆగిపోయింది. రైలువాగన్ల సరఫరాలేనికారణంగా బెల్లంపల్లి, కొత్తగూడెం కాలరీలలో ఎక్కడ ఖాళీస్థలంఉంటే అక్కడ బొగ్గు కుప్పలుకుప్పలుగా నిల్వలుపోసారు. ఈ పోసిన నిల్వలు కదిలే అవకాశాలెక్కడా కనపడకపోవడంతో మేనేజిమెంటు ఈ నిర్ణయానికి వచ్చింది.

వేగనుల కొరత ఇట్లానే కొంతకాలం సాగినట్లయితే తీసిన బొగ్గును నిల్వ చేసుకొనేందుకు చోటు దొరకని పరిస్థితులలో మేనేజిమెంటు యితర గనులలో కూడా ఉత్పత్తిని ఆపు చేయవలసిన పరిస్థితులు కలుగవచ్చునని పాలక వర్గంవారు ఆందోళన పడుతున్నారు.

ఫిబ్రవరి 1 వ తేదీ వరకు బెల్లంపల్లి, కొత్తగూడెం కాలరీలలో 64 వేల టన్నుల బొగ్గు నిల్వలు పేర్కొనిపోయి ఉన్నాయి. బొగ్గు సరఫరా లేక ఆంధ్రలోని చిన్న చిన్న పరిశ్రమలు మూత పడుతున్నాయని, వాటిలోని కార్మికులు నిరుద్యోగు లవుతున్నారని ఇప్పటివరకూ వార్తలు వచ్చాయి. ఇక ఇప్పుడు ఉత్పత్తయిన సింగరేణి బొగ్గు బైటకు వెళ్ళే మార్గం ఆనాటికంటే ఆనాడు తీసికట్టు అవడంతో బొగ్గు పరిశ్రమలో పని చేసే కార్మికులకే నిరుద్యోగ పరిస్థితులు ఎదురవుతాయేమో అనే భయాందోళనలు వెలిబుచ్చుతున్నారు.

ఫిబ్రవరి 6, 7 తేదీలలో 225 వేగన్లు కావాలని మేనేజిమెంటువారు కోరితే సెంట్రల్ రైల్వేవారు ఫిబ్రవరి 6 వ తేదీన 147 వేగన్లు, 7 వ తేదీన 131 వేగన్లు మాత్రమే సరఫరా చేయగలిగారు.

మొత్తం మూడు కాలరీలలోని సింగరేణి బొగ్గు వెళ్లడానికి రోజు 1 కి సగటున కావలసిన వేగన్ల సంఖ్య 450 అయితే దానిలో సెంట్రల్ రైల్వేవారు 350 వేగన్లు మాత్రమే సరఫరా చేస్తున్నారని తెలుస్తున్నది. ఉత్పత్తయిన బొగ్గంతా ఈవిధంగా మేట్టలా పేరుకుపోవడంతో ఆ బొగ్గును తిరిగి వేగన్లలోకి ఎక్కించడానికి అదనపు ఖర్చులు అవడమే కాకుండా బొగ్గు కుప్పలు వాటంతటవే వేడెక్కి బొగ్గు నాణ్యం కూడా తగ్గిపోయే పరిస్థితులు ఎదురవుతున్నాయి. కారీ అధికారులు యీ క్లిష్ట పరిస్థితులను సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటుకు తంతిద్వారా తెలియజేస్తూ వెంటనే అధిక సంఖ్యలో వేగన్లను సరఫరా చేయవలసిందిగా కోరారు.

చంద్రగోళంద్వారా వార్తాప్రసారం

పూర్తిగా రాకెట్ రేంజి (అమెరికా), ఫిబ్రవరి 11: అమెరికా నుంచి ఇవ్వాళ ఇక్కడికి చంద్రగోళంద్వారా పంపిన సందేశాలు సవ్యంగా చేరాయి. మొత్తం అయిదు సందేశాలను పంపారు. ఇవి ఒక్కొక్కటి ఇక్కడ అందటానికి 2.44 సెకన్లు పట్టింది. అంటే 4 85,682 మైళ్ళ దూరం వెళ్లుగతో సమానమైన వేగానికి ఇవి ప్రయాణమైనాయన్నమాట. చంద్రగోళం ద్వారా అంతర్జాతీయ సందేశాల ప్రసారానికి ఇదే ప్రథమం.



కొత్తగూడెం విద్యుత్కేంద్రానికి ప్రపంచబ్యాంకుచే 10 కోట్ల రుణం

ఎరువులఫ్యాక్టరీ పనిచేసేనాటికి విద్యుచ్ఛక్తి సరఫరా

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 11: కొత్తగూడెంవద్ద నెలకొల్పనున్న విద్యుదుత్పాదక కేంద్రానికి ప్రపంచబ్యాంకు నుంచి ఆర్థికసహాయం లభించగలదని అధికారపూర్వకంగా తెలిసింది.

ఈ కేంద్రాన్ని రు 10 కోట్ల ఖర్చుతో ఆంధ్ర ప్రభుత్వం స్థాపించనున్నది. ఇక్కడ ఉత్పత్తి కాగల విద్యుచ్ఛక్తి కొత్తగూడెం వద్ద రు 25 కోట్లతో నెలకొల్పే ఎరువుల ఫ్యాక్టరీకి ముఖ్యంగా వుద్దేశించారు. ఈ రెండింటిగురించి పని మూడవప్రణాళిక మొదటి ఏడాదిలో ప్రారంభం కాగలదు. ప్రాథమిక కార్యక్రమాలు అప్పుడే జరుగుతున్నవి.

ప్రపంచ బ్యాంకు నుంచి ఈ విద్యుత్పాదక కేంద్రానికి లభించే సహాయం భారత ప్రభుత్వం ద్వారా అందగలదని ఒక అధికార ప్రతినిధి అన్నారు. ప్రపంచ బ్యాంకు నూనూలుగా కేంద్రానికి ఋణాలిస్తుంది. కేంద్రం రాష్ట్రాలకు మంజూరు చేస్తుంది. ఈ కొత్తగూడెం విద్యుత్కేంద్రాన్ని కూడా ప్రపంచ బ్యాంకు సహాయం పొందే జాబితాలో భారత ప్రభుత్వం చేర్చింది.

ప్రపంచ బ్యాంకుకు చెందిన శ్రీ గ్రే మార్షల్ ఇటీవల హైదరాబాదు సందర్శించారు. రాష్ట్ర విద్యుచ్ఛక్తి ఛీఫ్ ఇంజనీరుతో, తదితర అధికారులతోను చర్చలు జరిపారు. మార్షల్ నివేదికతోనే సహాయం విషయం ప్రపంచ బ్యాంకు నిర్ణయిస్తుంది.

అంతా బాగా జరిగితే ముత్తం రు 10 కోట్లు ప్రపంచబ్యాంకు భారత ప్రభుత్వం ద్వారా ఋణంగా ఇచ్చే అవకాశంవున్నది. దీనివల్ల ఆంధ్ర ప్రభుత్వానికి చాలాభారం తగ్గుతుంది. దీని కోసం కేటాయించిన నిధులను ఇతర ప్రయోజనకర కార్యాలకు వినియోగిస్తారు.

ఎరువుల ఫ్యాక్టరీ పనిచేయడం మొదలెట్టేటప్పటికి కొత్తగూడెం విద్యుత్కేంద్రంనుంచి విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదని అధికార ప్రతినిధి తెలిపారు. అయితే పారిశ్రామిక గృహ, అవసరాలకు కూడా కొద్దిగా లభించగలదన్నారు.

చెట్టుపైన రామనామ: క్రింద పోలీసు పాట్లు

త్రివేంద్రం, ఫిబ్రవరి 10: కషాయవస్త్రాలు ధరించి నగర మధ్యంలోనున్న వంద అడుగుల ఎత్తుగల కొబ్బరిచెట్టు మొన్న ఎలో కూర్చున్న ఒక వ్యక్తి నేడు నగర పోలీసులకొక పెద్ద సమస్య తెచ్చిపెట్టాడు.

ఉదయం నాలుగు గంటలకు ఈ ఉన్నతి ప్రదేశాన్ని అధిరోహించి రామనామ స్మరణకు పూనుకొన్న ఈ వ్యక్తి క్రిందికి దిగేటట్టు చేయాలని రాత్రి తొమ్మిదివరకూ నగర పోలీసులు చేసిన కృషి ఫలించలేదు.

చెట్టుపైనున్న ఈ వ్యక్తి విషయమై అప్రమత్తతతో వ్యవహరించటానికి చెట్టుక్రింద పోలీసులను నియమించారు.

చౌకగడియారాల ఉత్పత్తి

వ్యాపార రంగంలో ఫ్యాక్టరీకి అనుమతి

బొంబాయి, ఫిబ్రవరి 10: వ్యాపార రంగంలో ప్రప్రథమముగా చౌకరకం గడియారాలు తయారుచేసే కర్మాగారం స్థాపనకు భారత ప్రభుత్వమువారు అనుమతించారు.

బొంబాయి దగ్గరి గోరేగాంలో స్థాపించే ఈ కర్మాగారంలో ఈ సంవత్సరాంతమునకు వుత్పత్తి ప్రారంభమవుతుందని, అయిదేళ్ళ అనంతరంగ, 10,000 గడియారాలు తయారు అవుతాయని తెలుస్తోంది. ఉత్పత్తినిధి అభివృద్ధికి కావలసిన సౌకర్యాలను కూడా కర్మాగారంలో ఏర్పాటు చేస్తున్నారు.

ఫ్రెంచివారు తమ వాటా క్రింద డబ్బుకు బదులు యంత్ర పరికరాలు సరఫరా చేస్తున్నట్లు భారతీయ కంపెనీ భానిక్స్ వాచ్ కంపెనీ ప్రతినిధి చెప్పారు. త్వరలోనే రెండున్నర యుకరాల స్థలంలో శంకుస్థాపన జరుగుతుంది. ఈ కర్మాగారం విశేష మేమన గడియారాలకు కావలసిన 'జ్యూయల్సు' కూడా ఇక్కడే తయారు చేస్తారని కూడా ఆ ప్రతినిధి అన్నారు.

అడవిమనిషిపై అన్వేషణ

క్లవాంగ్ (దక్షిణమలయా), ఫిబ్రవరి 10: ఇంతవరకూ "మంచు మనిషి" గురించి వింతలు విశేషాలు వింటున్నాం. కాని ఇప్పుడు మరో క్రొత్తరకం మనిషి అడుగుల జాడలు కనిపించాయి. ఈ మనిషి పాదం పొడవు 30 అంగుళాలు. నడిచిన దోవలో చెట్లకొమ్మలన్నీ - 10 అడుగుల ఎత్తున వున్నవికూడా విరిచి పారవేసివున్నాయి. దట్టమైన అడవిలో ఈ మనిషికోసం అన్వేషణ సాగుతోంది.

మనిషిజాడ తెలియకపోయినా ఆ మనిషి వుండి వుంటాడన్న దృఢవిశ్వాసంతో వీరు తిరిగి వచ్చారు.

సమ్ సాయింత్రం యూసఫ్ అనే అన్వేషకుడు ఒక వింత జంతువులా అరిచాడని, అడవి నుంచి అదేవిధంగా సమాధానం వచ్చిందని గేమ్ వార్డెన్ చెప్పాడు. ఈ అగుపు అచ్చం టార్జాన్ అడవి మనిషి లాగా వున్నాడు.

ఇంతకూ ఈ మనిషిని "మడ్ మాన్" అంటున్నారు.

మధ్యప్రదేశ్‌లో ఇద్దరు బందిపోట్ల హతం

గ్వాలియర్, ఫిబ్రవరి 10: ఇటీవల శివపూర్ సబ్‌డివిజన్, కార్‌హిల్ పోలీసు సర్కిల్‌లోని కీకారణ్యములో రెండు సంఘటనలలో ఇద్దరు బందిపోట్లు హతమయ్యారు. వారివద్ద రెండు తుపాకులు, కొన్ని తూటాలు పోలీసులకు దొరికాయి.

దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ

క్రొత్త ఢిల్లీలో రాష్ట్రపతి ప్రధాని ప్రభృతుల వివరాల సేకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: నేటి ప్రాతఃకాల దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైంది. ఇందుకు నియోగితులైన 10 లక్షలమంది ఉద్యోగులూ దేశంలోని ప్రజానీకపు సంఖ్యను లెక్కకట్టటానికి పూనుకున్నారు. వీరు దాదాపు 40 కోట్ల ప్రజానీకపు ఆర్థిక సాంఘిక సామాజికపు స్థితిగతుల వివరాలను కూడా సేకరిస్తారు. ఈ వివరాలు ప్రణాళికా రచయితలకు ఎంతగానో ఉపకరిస్తాయి.

ఈ జనాభా లెక్కల, వివరాల సేకరణ ఈ నెల ఆఖరువరకూ సాగుతుంది. ఆ తరువాత సేకరణ ఉద్యోగులు మార్చి 1 వ తేదీనుండీ 5 వ తేదీవరకూ త్వరితగతిన తాము సేకరించిన లెక్కలను పరిచూసి క్రొత్తగా జన్మించిన వారిని నమోదుచేసి ఇప్పటినుండీ మార్చిలోపల మరణించిన వారిపేర్లను తొలగిస్తారు.

ఈ జనాభాలెక్కల సేకరణలో ఆర్థిక వివరాలకు అత్యధిక ప్రాధాన్యతనివ్వటమే కాకుండా ఈ సందర్భంలో కుటుంబం మొత్తాన్ని ఒకటిగా పరిగణిస్తారు. అంతే కాకుండా ఈ జనాభా లెక్కల సేకరణ సందర్భంగా దేశంలోని సాంకేతికులను, శాస్త్రజ్ఞులను ప్రత్యేకంగా లెక్కతీస్తారు. వీరు ప్రత్యేకమైన ప్రశ్నావళికి విడి కార్డులలో సమాధానం ఇవ్వవలసి ఉంటుంది.

నేడు ప్రారంభమైన లెక్కల సేకరణ కార్యక్రమంలో రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ, జెకే యాంగశాఖమంత్రి శ్రీ గోవిందవల్లభ పంత్ లు జనాభాదాయోగులకు ముందుగా వివరాలు సేకరించిన వారిలో ఉన్నారు.

ఢిల్లీలోని ప్రాంతీయ జనాభా సేకరణ సూపరింటెండెంటు శ్రీ బల్ దేవ్ రాజ్ రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల వివరాలను, వారి కుటుంబ వివరాలను సేకరించారు. జనాభాలెక్కల ప్రధాన కమీషనరు శ్రీ ఎ. కె. మిత్రా కూడా ఆ సందర్భంలో అక్కడ ఉన్నారు.

ప్రధాని నెహ్రూ తమ మాతృభాషను హిందీ-ఉర్దూగా పేర్కొన్నారు. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ తమ మాతృభాషను హిందీ అని పేర్కొన్నారు. తన విద్యార్హతి ఎం. ఎ; బార్ ఎట్-లా అనీ, ఉద్యోగం భారత ప్రధానమంత్రి అని శ్రీ నెహ్రూ వివరించారు.

ప్రధాని నెహ్రూ తాము ప్రకృతి శాస్త్రంలో కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ఆనర్సు పట్టం పొందిన విషయాన్ని చెప్పటం మరచిపోయారు. ఆ అందువల్ల శాస్త్రజ్ఞులకూ సాంకేతికులకూ జనాభాలెక్కల అధికారి ఇచ్చే ప్రత్యేక పత్రాన్ని ప్రధానికి ఇవ్వటం జరుగలేదు. జనాభాలెక్కల సేకరణ అధికారులు ఇప్పుడు ప్రత్యేక ప్రశ్నావళి పత్రాన్ని ప్రధానికి పంపుతున్నారు. ఆయన ఆ పత్రాన్ని పూర్తి చేసి అధికారులకు తిరిగి పంపిస్తారు.

బెంగుళూరులో

నేడు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన జనాభాలెక్కల సేకరణలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ బి. డి. జెట్టి ప్రప్రథముగా అధికారికి తమ వివరాల నందచేశారు.

జనాభాలెక్కల సేకరణకుగాను నగరాన్ని 1470 బ్లాకులుగా విభజించారు. 1900 మంది సేకరణ ఉద్యోగులూ పర్యవేక్షకులు నేడు తమ కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి ఉద్యోగికి 120 గృహాలు కేటాయించారు. ఈ గృహాలలో నివసించే వారి సమగ్ర వివరాలను ఈ అధికారులు ఈ నెల ఆఖరులోగా సేకరించవలసి ఉంటుంది.

బొంబాయిలో

నేడు 10 వేలమంది ఉద్యోగులు, సూపర్వయిజర్లూ బొంబాయి నగరంలో జనాభాలెక్కల సేకరణకు ఉపక్రమించారు.

నేడు ముందుగా వివరాలు ఇచ్చిన వారిలో బొంబాయి మేయరు శ్రీ వి. ఎన్. దేశాయ్, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాణ్, వారి కుటుంబ సభ్యులూ ఉన్నారు.

ప్రస్తుత జనాభాలెక్కల సేకరణ ప్రాధాన్యతను వివరిస్తూ కొల్లా కమర్షియల్ బిబ్లిస్తరణ యంత్రాల సహాయంతో ప్రచారం గావించారు. మహారాష్ట్రంలో దాదాపు లక్షమంది ఉద్యోగులు పైగా ఈ కార్యక్రమంలో నిమగ్నులై ఉన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో గవర్నర్ వివరాల నమోదు

హైదరాబాద్, ఫిబ్రవరి 10: ఆంధ్రప్రదేశ్‌లో జనాభా లెక్కల సేకరణ ఇవాళ ఉదయం గవర్నరు శ్రీ భీమసేన్ సచార్‌ను నమోదు చేయటంతో రాష్ట్రం అంతటా ప్రారంభమైంది.

ఆంధ్రప్రదేశ్ సెన్సస్ సూపరింటెండెంట్ శ్రీ ఎ. చంద్రశేఖర్ హైదరాబాద్ పురపాలక సంఘం కమీషనర్ శ్రీ సి. యస్. శాస్త్రి సమక్షములో రాజభవన్‌లో శ్రీ సచార్ వారి భార్య పేర్లను నమోదు చేశారు.

సుమారు 50 వేల మంది ఇవాళనుండి నెలాఖరువరకు ఇంటింటికివెళ్లి జనాభా వివరాలు సేకరిస్తారు. వీటిలో చాలావరకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామోద్యోగులు వున్నారు. ఒక్కొక్కరు పల్లెల్లో 750 మందిని పట్టణాల్లో, 600 మందిని నమోదు చేస్తారు.

ఖాన్ సాహెబ్ హంతకునికిఉరి

భావల్పూర్, ఫిబ్రవరి 10: రిపబ్లికన్‌పార్టీ నాయకుడుగా వుండిన డా॥ ఖాన్ సాహెబ్‌ను 1958 మేలో హత్య చేసిన మాజీ రివిన్యూ సూపర్వైజర్ ఆటా మహమ్మద్ (31) ను ఇవాళ ఉరి తీశారు.

ప్రభుత్వోద్యోగులకు శెలవు మంజూరు

నిబంధనలను వివరిస్తూ భారతప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: ప్రభుత్వోద్యోగులు వీలైనంతవరకు ప్రతివీడాది అడపాదడపా శెలవుతీసుకుంటూ వుండాలని ఒక పరిపత్రము ద్వారా భారత ప్రభుత్వమువారు సూచించారు.

"పని చురుకుగా, సమర్థతతో జరగాలంటే ప్రభుత్వ ఉద్యోగులు అడపాదడపా శెలవుతీసుకొని ఉత్సాహంతో పనికి తిరిగిరావటం వాంఛనీయం. ఒకేసారి శెలవు ఇవ్వటానికి వీలులేకపోతే వంతులవారీగా ఉద్యోగులకు శెలవు లభించేటట్లు ఒక జాబితాను తయారు చేయవలసిందిగా శెలవు మంజూరుచేసే అధికార్లను కోరడమైంది.

ఫండమెంటల్ నిబంధన 67 నుపరించి ఉద్యోగి శెలవును హక్కుగా కోరటానికి వీలులేదు. పని అవసరాన్ని బట్టి ఇచ్చే అధికారం, నిరాకరించే అధికారం మంజూరుచేసే అధికారికి వుంది. అందరికీ ఒకేసారి శెలవు ఇవ్వవలసి వస్తే పనికి భంగం కలుగుతుందనే భావంతో ఈ నిబంధన ఏర్పడినట్లు దేశీయ వ్యవహారాల మంత్రిత్వమువారు వివరించి వున్నారు. నిబ్బంది శెలవులను తగ్గించాలనే ఉద్దేశ్యమితో ఈ నిబంధన చేయలేదని కూడా స్పష్టంచేసివున్నారు." అని ఆ పరిపత్రములో సూచించారు.

ఉద్యోగులు ప్రతి వీడాది కొంత శెలవు వాడుకొనుటకు వీలుగా పనిని సరుబాటు చేయాలని శాఖాధిపతులకు వేరొక నిర్ణయం సంఘం వారు కూడా సూచించివున్నారు.

భాయీ సాబ్

"బహుమతి పత్రాల ద్రా మళ్ళీవచ్చేస్తున్నదట! ఈసారి ఏమవుతుందో?"

నోటీసు

చిత్తూరుజిల్లా పరిషత్ ఆఫీసులో నున్న వారపు పంతలలో రుసుములు 1961-62 సం॥ మార్కు వసూలుచేసు కొను మార్కు లీసు స్టాంపు కేసులలో తెలిపిన తేదీలలో, వేళలలో ఆయా స్థలముల నద్ద సదరు మరతులకు లోబడి బహిరంగముగా వేలం చేయబడును. లీసు స్టాంపు కేసుల కొరకు ఇతర వివరములు చిత్తూరుజిల్లా పరిషత్ ఆఫీసు నుండి పొందవచ్చును.

కె. సత్యనారాయణరావు,
కార్యదర్శి.
జిల్లాపరిషత్ ఆఫీసు, చిత్తూరు.

నోటీసు

అనంతపురం జిల్లా పరిషత్‌కు కావలసిన కలపతో చేయబడిన సామానులు సరఫరా చేయుటకు సీలు చేయబడిన టెండర్లు 22-2-61 వ తేదీ 4 గంటలకోపల పంపుకొనవలయును. అదేతేదీన జిల్లాపరిషత్ ఆఫీసులో సాయంత్రము 5 గంటలకు టెండర్లు తెరవబడును. టెండరు ప్రకటన, నమూనా బగ్గెరాలు దరఖాస్తుతో పంపరు. 2/-లు చెల్లించిన తరువాత పంపబడును. పి.చెన్నకేశవులునాయుడు
శెక్రటరీ.
7-2-1961 జిల్లాపరిషత్, అనంతపురం.

టెండరు నోటీసు

1960-61 వ సంవత్సరమునకు జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలకు సైన్సు సామగ్రి సరఫరా చేయుటకు సీలు చేసిన టెండర్లు 20-2-61 వ తేదీ సా॥ 4 గంటలలోగా చేరునట్లు కోరడమైనది.

టెండరు ఫారములు మరియు మరతులకు రు 2/-లను చెల్లించి పొందిన చలానాను చూపి, పని చేయు వేళలలో జిల్లా పరిషత్ ఆఫీసు, గుంటూరు, వారి నుండి పొందవచ్చును.

ఎమ్. ఎస్. ప్రకాశరావు,
డిప్యూటీ శెక్రటరీ,
జిల్లా పరిషత్ ఆఫీసు, గుంటూరు.

ది ఈస్ట్రన్ షిపింగ్ కార్పొరేషన్ లిమిటెడ్.,

స్టైయిట్స్/మద్రాసు

t.s.s. "సేట్ ఆఫ్ మద్రాస్"

పై నౌక ప్రయాణీకులతో, సింగపూరు, పోర్టు స్వీటన్‌హాం, పెనాంగుల నుండి నాగపట్నమునకు **13-2-61** తేదీ ఉదయం 6 గంటలకున్ను, మద్రాసుకు **14-2-61** తేదీ ఉదయం 7 గంటలకున్ను చేరుకొనగలదు. నౌక తేవు చేరగానే ప్రయాణీకులు నౌకనుండి దింపబడుదురు. మద్రాసు ప్రయాణీకులు నాధ్యక్షులో దిగుదురు. ఏజంట్లు :

కే.పి.వి. పేక్ మహమ్మద్
కాదర్ అండ్ కంపెనీ.
41, లింగిశెట్టివీధి, మద్రాసు-1.
ఫోన్ నెం: 4972.

టెండరు నోటీసు

పేరు కొయ్య భర్నీచరు, భోజనోపకరణములు, రైలుగంటలు, టేబిలు గడియారములు, శాశ్వతముద్రలు బగ్గెరా సుమారు రు. 15250 విలువగలవి సప్లయి చేయుటకై 20-2-61 తేదీ సా॥ 5-00 గంటలలోగా సీలువేసిన కవర్లలో టెండర్లు అందుకొనబడును. ఇవన్నియు "నిరుద్యోగ విద్యావంతుల సహకార్థ ప్రణాళిక" క్రింద తెరువబడిన జిల్లాపరిషత్ ప్రాథమిక పాఠశాలలకు కావలెను. పూర్తి వివరములు గల స్పెసిఫికేషన్ ఫారములు, యితర మరతులు గల కాపీలు కావలసినవారు కాపీ 1కి 1కి రు. రు వంతున చెల్లించి, పరిషత్ ఆఫీసునుండి పొందవలెను.

మరా: బోర్డులో ఆర్డరు అంగీకరింపబడును. శే. సత్యనారాయణరావు.
శెక్రటరీ.
జిల్లాపరిషత్ ఆఫీసు, చిత్తూరు.

వేలం నోటీసు

జమ్మలమడుగు పంచాయతీ 1961-62 సంవత్సరమునకు యీ క్రింద కనుపరచిన బిటములు బహిరంగ వేలము 20-2-61 తేది సాయంత్రము 8 గంటలకు పంచాయితీ ఆఫీసులో శ్రీ ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే గాని వారి వద్ద తెరువుపొందినవారిచే గాని వేలము వేయబడును. పాడదలచిన వారు యీ క్రింద కనుపరచిన ధరావతు పంచాయితీ ఆఫీసులో చెల్లించి వేలములో పాల్గొనవలయును. పూర్తి వివరములు పంచాయితీ ఆఫీసు పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

బిటములు	కట్టవలసిన ధరావతు
(a) దినసరి మార్కెటు	రు. 100-00
(b) బండ్ల పెట్ట	రు. 80-00
(c) జంతు వధశాల	రు. 50-00
(d) బస్సుస్టాండు	రు. 100-00

టెండర్లు

(2) ఈ పంచాయితికి 2 కసువు బండ్లు 1 మైలబండికి రోడ్డులను, మనిషిని, సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 21-2-61 తేది ఉదయము 10 గంటల నుండి సాయంత్రము 5 గంటలవరకు పంచాయితి ఆఫీసులో తీసికొనబడును. ప్రతి ఒక్కొక్క బండికి ధరావతు రు. 100/- చెల్లించి, రసీదు జతపరచి, టెండర్లు పెట్టవలయును. డెపాజిట్టు చెల్లించని టెండర్లు నిరాకరింపబడును.

(సం) కె. సి. చిరుపుల కొండయ్య.
ప్రెసిడెంటు మరియు ఎగ్జిక్యూటివు ఆఫీసరు, జమ్మలమడుగు.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 6

Applications are invited for undermentioned posts from Indian citizens and persons of Indian origin migrated from Pakistan with intention of permanently settling in India or subjects of Nepal, Sikkim or Portuguese or former French possessions in India. *Age-limits relaxable for Government servants except where otherwise specified.* Upper age-limits relaxable by 5 years for Scheduled Castes and Scheduled Tribes candidates and upto 45 years for displaced persons from Pakistan. No relaxation for others, save in exceptional circumstances, and will in no case be relaxed beyond three years. *Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified.* Particulars and application forms from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post and should be accompanied by self-addressed unstamped envelope for each post at least of size 9" × 4" indicating thereon name of posts for which forms are required. Closing date for receipt of application with treasury receipt or crossed Indian Postal Order for Rs. 7.50 (Rs. 1.87 for Scheduled Castes and Scheduled Tribes). 13th March, 1961 (27th March, 1961 for applicants from abroad). Commission may remit genuinely indigent and bonafide displaced persons' fee. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms not available and deposit fee with local Indian Embassy. If required candidates must appear for personal interview.

1. *One Extension Officer (Junior) in the Department of Agriculture, Ministry of Food and Agriculture.* Post temporary but likely to continue indefinitely. Reserved for Scheduled Castes/Tribes candidate if such suitable candidate available, otherwise treated unreserved. *Pay:* Rs. 350-350-380-380-30-590-E.B.-30-770-40-850 (subject to revision in the light of Pay Commission's recommendations). Higher initial pay to specially qualified and experienced candidate. *Age:* Below 45 years. *Qualifications:* Essential :—(i) Degree in Agriculture of recognised University. (ii) Extension training with particular reference to rural youth organisations. (iii) Knowledge of rural conditions in different parts of India.

2. *One Lecturer (Ordinary Scale) in Chemistry and Chemical Technology, Delhi Polytechnic.* Post permanent. *Pay:* Rs. 375-25-500-30-590-E.B.-30-650. Higher initial pay to specially qualified and experienced candidate. *Age:* Below 35 years. *Qualifications: Essential* :—(i) At least second class Masters degree' in Chemistry or Chemical Technology of recognised University or equivalent. (ii) About three years' teaching and/or research experience in first grade college or University.

3. *Four Lecturers in Engineering (Civil-2, Mechanical-1 and Electrical-1) for Government Polytechnic, Himachal Pradesh Administration.* Posts temporary for 3 years in the first instance but likely to become permanent. *Pay:* Rs. 350-350-380-380-30-590-E.B.-30-770-40-850 (subject to revision in the light of Pay Commission's recommendations). Higher initial pay to specially qualified and experienced candidates. *Age:* Below 35 years. *Qualifications: Essential.* (i) At least second class degree in Civil/Mechanical/Electrical Engineering of recognised University. (ii) About two years' professional and/or teaching experience.

4. *Five Senior Scientific Officers, Grade I (Mathematics) in the Research and Development Organisation, Ministry of Defence.* Posts temporary but likely to become permanent. Other things being equal Scheduled Castes/Tribes candidates preferred. *Pay:* Rs. 600-40-1,000-1,000-1050-1,050-1,100-1,100-1,150(subject to revision in the light of Pay Commission's recommendations). Higher initial pay to specially qualified and experienced candidates. *Age:* Preferably above 35 years. *Qualifications: Essential.* (i) First Class Master's degree or Doctorate in Mathematics of recognised University. (ii) Experience of high quality research work for a fairly long period.

5. *Assistant Research Officer (Rinderpest), Indian Veterinary Research Institute, Izatnagar.* Post permanent but appointment to be made on temporary basis in lien vacancy. Reserved for scheduled castes/Tribes candidate if such suitable candidate available otherwise treated unreserved. *Pay:* Rs. 350-25-500-30-590-E. B.-30-800-E. B.-30-830-35-900. Higher initial pay to specially qualified and experienced candidate. *Age:* Below 35 years. *Qualifications: Essential.* (i) Degree or Diploma in Veterinary Science of a recognised University/Institution. (ii) About 2 years' post-graduate training/experience in a well established bacteriological laboratory.

6. *Three Directors in the Office of the Textile Commissioner, Ministry of Commerce and Industry.* Posts temporary. Other things being equal Scheduled Castes/Tribes candidates preferred. *Pay:* Rs. 1.300-60-1,600. Higher initial pay to specially qualified and experienced candidates. *Age:* Below 45 years. *Qualifications: Essential.*—(i) Degree or Diploma in Textile Manufacture/Textile Technology of recognised University or equivalent. (ii) About eight years' experience of management and running of textile mills including experience of spinning and/or weaving and service in Central or State Government organisations with duties connected with textile industry or service in a technical institution or under a University connected with Textile Technology.

7. *One Assistant Surgeon (Grade I), Trisuli Hydel Project, Nepal, Ministry of Health.* Post temporary. *Pay:* Rs. 260-15-440-20-500 *plus* non-practising allowance of 25 per cent of pay. In addition, Nepal allowance of Rs. 300 p.m. (if married), and Rs. 225 p.m. (if single) will be admissible. (Scale of pay and allowances are subject to revision in the light of Pay Commission's recommendations). Private practice will not be allowed. Higher initial pay to specially qualified and experienced candidate. *Age:* Below 30 years. *Qualifications: Essential.*—(i) A Medical qualification included in the First or Second Schedule or Part II of Third Schedule to the Indian Medical Council Act, 1956. (Persons possessing qualifications included in Part II of Third Schedule should also fulfil the conditions relating to registration specified in Section 13 (3) of the Act.) (ii) About two years' experience as House Surgeon or in private practice.

8. (*I*) *One Assistant Provident Fund Commissioner, Grade I, and (II) One Assistant Provident Fund Commissioner, Grade II, Employees' Provident Fund Organisation, Ministry of Labour and Employment.* Posts temporary and likely to be retained on permanent basis. Reserved for Scheduled Castes/Tribes candidate; if no such suitable candidates available, will be treated unreserved. *Pay:* Post (I)—Rs. 350-25-500-E.B.-30-650-E.B.-30-800. *Post (II)*—Rs. 275-25-500-E.B.-30-800. (Scale of pay subject to revision in the light of Pay Commission's recommendations). Higher initial pay to specially qualified and experienced candidates. *Age:* Below 40 years. *Qualifications Essential.*—(i) Second Class Degree in Economics, Commerce or Law of recognised University; *or* Chartered Accountant. (ii) About five years' actual experience as Chartered Accountant, or in a Bank in managerial capacity, or in a Commercial Firm of standing, or at the Bar with good knowledge of Income-tax Law and company finance, or in responsible capacity in Government or semi-Government organisation.

9. *One Cost Accountant, Films Division, Ministry of Information and Broadcasting.* Post temporary and likely to continue. Other things being equal. Preference given to Scheduled Tribes candidate. *Pay:* Rs. 270-10-290-15-320-E.B.-15-425-E.B.-15-530. Higher initial pay to specially qualified and experienced candidate. *Age:* Below 35 years. *Qualifications: Essential.*—(i) Must have passed the Associateship Examination of the Institute of Cost and Works Accountants, London or Calcutta. (ii) About three years' practical experience in Cost Accounting.

10. *One Drilling Engineer for the Geological Survey of India, Ministry of Steel, Mines and Fuel.* Post temporary but likely to continue indefinitely. Reserved for Scheduled Castes candidate if such suitable candidate available, otherwise treated unreserved. *Pay:* Rs. 1,300-60-1,600. Higher initial pay to specially qualified and experienced candidate. *Age:* Preferably below 50 years. *Qualifications: Essential.*—(i) Degree in Mechnical or Mining Engineering of recognised University (*or*) Diploma in Mining of the Indian School of Mines and Applied Geology, Dhanbad. (ii) Training in different methods of core drilling including diamond and rotary drilling. (iii) About twelve years' experience in drilling different formations with various types of drilling machines with different core diameters including angle hole drilling.

11. *One Reader in Pathology, Medical College, Pondicherry, Ministry of Health.* Post permanent. *Pay:* Rs. 500-30-800 *plus* non-practising allowance of Rs. 150 p.m. (Scale of pay subject to revision in the light of Pay Commission's recommendations). Private practice of any kind will not be allowed. Higher initial pay to specially qualified and experienced candidate. *Age:* Below 35 years. *Qualifications: Essential.*—(i) A Medical qualification included in the First or Second Schedule or Part II of Third Schedule to the Indian Medical Council Act, 1956. (Persons possessing qualifications included in Part II of Third Schedule should also fulfil the conditions relating to registrations specified in Section 13 (3) of the Act.) (ii) Post-graduate/Research Degree or Diploma, *e.g.*, M.D. (Pathology), or M.D. (Medicine) or M.R.C.P. with special experience in Pathology. (iii) About four years' teaching experience as Lecturer/Demonstrator in Pathology in a Medical College.

12. *Lecturer in Animal Nutrition, Post-graduate College of Animal Sciences, Indian Veterinary Research Institute, Izatnagar.* Post temporary. Reserved for Scheduled Castes/Tribes candidate if such suitable candidate available otherwise treated unreserved. *Pay:* Rs. 350-25-500-30-590-E.B.-30-800-E.B.-30-830-35-900. Higher initial pay to specially qualified and experienced candidate. *Age:* Below 35 years. *Qualifications: Essential.* (i) Master's degree in Chemistry or Bio-chemistry of a recognised University; *or* Degree in Agriculture or Degree/Diploma in Veterinary Science of a recognised University/Institute followed by special training in Animal Nutrition; *or* Equivalent qualifications. (ii) About three years' research experience in Animal Nutrition.

13. *One Civil Assistant Surgeon, Grade I (Radiology), Irwin Hospital, New Delhi, Ministry of Health.* Post temporary but likely to continue. Reserved for Scheduled Tribes/Castes candidate; if no such suitable candidate available, will be treated unreserved. *Pay:* Rs. 260-15-440-20-500 *plus* non-practising allowance of 25 per cent of pay. (Scale of pay subject to revision in the light of Pay Commission's recommendations). Private practice including consultant practice not allowed. Higher initial pay to specially qualified and experienced candidate. *Age:* Below 30 years. *Qualifications: Essential.*—(i) A Medical qualification included in the First or Second Schedule or Part II of Third Schedule to the Indian Medical Council Act, 1956. (Persons possessing qualifications included in Part II of Third Schedule should also fulfil the conditions relating to registration specified in Section 13 (3) of the Act.) (ii) About two years' experience as Radiologist in a general Hospital.

14. *One Lecturer in Anatomy, Medical College, Pondicherry, Ministry of Health.* Post permanent. *Pay:* Rs. 450-10-550 *plus* non-practising allowance at the rate of 25 per cent of payper mensam. No private practice or tuition of any kind will be allowed. Higher initial pay to specially qualified and experienced candidate. *Age:* Below 45 years for all including Government servants. *Qualifications: Essential.*—(i) Medical qualification included in the First or Second Schedule or Part II of the Third Schedule to the Indian Medical Council Act, 1956. (ii) Post-graduate/research degree or diploma in Anatomy. (iii) About three years' teaching experience as Demonstrator in Anatomy/Surgery, Registrar/Tutor or any equivalent post in Anatomy/Surgery in a Medical College. (iv) Must be registered under the State Medical Registration Act.

15. *Deputy Director (Production), Publications Division, Ministry of Information and Broadcasting.* Post temporary but likely to continue. Reserved for Scheduled Castes/Tribes candidate if such suitable candidate available otherwise treated unreserved. *Pay:* Rs. 1,100-50-1,400. Higher initial pay to specially qualified and experienced candidate. *Age:* Below 45 years. *Qualifications: Essential.*—(i) Degree of a recognised University. (ii) About 10 years' experience in a responsible position in publishing and business side of a publishing house/Government publicity organisation calling for adequate knowledge of quality printing and production including layout, photography and art work, and experience of handling advertisements and sales and distribution of publications.

16. 3 *Assistant Directors (Grade II) (Non-technical) in the Office of the Textile Commissioner, Ministry of Commerce and Industry.* Posts temporary but likely to continue on long term basis. Other things being equal, preference to Scheduled Castes/Tribes candidates. *Pay:* Rs. 325-25-500-30-590. Higher initial pay to specially qualified and experienced candidates. *Age:* Below 35 years. *Qualifications: Essential.*—(i) Degree of a recognised University or equivalent. (ii) About three years' experience in responsible capacity in work connected with handloom/textile industry/industry in general, including secretarial/organisational/administrative experience.

CORRIGENUM

Administrative Officer, Delhi Polytechnic, Ministry of Scientific Research and Cultural Affairs. In partial modification of item No. 14 of Commissions Advertisement No. 4 which was published on 28-1-1961, it is notified for general information that the scale of pay for the post has since been revised to Rs. 700-40-1,100-50/2-1,250. Other conditions remain unchanged.

INDIAN ADMINISTRATIVE SERVICE Etc. EXAMINATION, 1961

The Union Public Service Commission will hold at Allahabad, Bangalore, Bhopal, Bombay, Calcutta, Cuttack, Delhi, Hyderabad, Madras, Nagpur, Patiala, Patna, Shillong, Trivandrum and London a competitive examination commencing on the 6th October, 1961, for recruitment to three categories of services as follows :

I
(i) The Indian Admintisraive Service
(ii) The Indian Foreign Service
II
The Indian Police Service
III
(i) The Indian Audit and Accounts Service
(ii) The Indian Customs and Central Excise Service
(iii) The Indian Defence Accounts Service
(iv) The Indian Income-tax Service (Class I)
(v) The Indian Postal Services (Class I)
(vi) The Indian Railway Accounts Service
(vii) The Transportation (Traffic) and Commercial Departments of the Superior Revenue Establishment of Indian Railways
(viii) The Military Lands and Cantonments Service (Class I)
(ix) The Central Secretariat Service, Section Officers' Grade
(x) The Railway Board Secretariat Service, and
(xi) The Customs Appraisers Service (Class II)

Age-limits on 1-8-1961 : Indian Police Service 20-24 years; other services 21-24 years; candidates, other than Scheduled Castes or Scheduled Tribes or residents of former French Settlements or of Andaman and Nicobar Islands, not eligible to compete more than two times for each of the three categorics of services, but this restriction will apply only from the 1961 examination onwards; upper age-limit, however, relaxable in favour of Scheduled Castes, Scheduled Tribes, *bona fide* displaced persons from Pakistan, residents of the former French Settlements which have now become part of India, candidates from the Andaman and Nicobar Islands and certain categories of Government servants. *Qualifications :* I.A.S. and I.F.S.—A degree in Arts, Science (but not a science degree in Technology or Chemical Engineering), Commerce, Agriculture or in Civil, Mechanical or Electrical (including Tele-communication) Engineering or its equivalent; Law Degree Poona, Gujerat and Karnatak Universities (Revised Course) acceptable. Law Degree Bombay University (Revised Course) with certain reservations and B.L. Degree of Andhra University also acceptable. Other Services.—A Degree or its equivalent. *Full particulars and application forms* obtainable from the Secretary, Union Public Service Commission, Dholpur House, D.H.Q., P.O. New Delhi-11, by remitting Re. 1.00 by money order or on cash payment at the counter. *Candidates must clearly state on money order coupons "Indian Administrative Service, etc., Examination, 1961" and also give their name and full postal address in block letters.* Postal orders or cheques or currency notes will not be accepted in lieu of money orders. Completed applications must reach the Union Public Service Commission by the 10th April, 1961 (24th April, 1961 in case of candidates residing abroad).

D. A. 620(44)

యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ప్రకటనలు ప్రతి శనివారము ఆంధ్రపత్రికలో వెలువడును.

పబ్లిక్ పరిశ్రమలు

విభిన్నలాభకాటికుటీరపరిశ్రమలపూర్తి వివరములు, అందుకు అవసరమైన ముడిపదార్థములు యంత్ర పరికరాలు లభించే ప్రదేశములు తెలుపబడియున్న సరికొత్త పుస్తకం ధరరు.2-50పోస్టేజిరు.1.25Cottage Industry (AME-173) Post Box 1262, Angoori Bagh, Delhi-6.

టెండరు నోటీసు

తణుకు తాలూకా, గోటేరు పంచాయితీలోని గోటేరు పశేజ గోడ్డు మరమ్మతు చేయుటకు తయారు కావబడిన రు 5000 ల ఎస్టిమేటు దాఖలా పనిని మార్చి నెలాఖరులోగా పూర్తి చేయుటకుగాను 17-2-1961 వ తేదీ సాయంకాలము 3 గంటల వరకు ఈదిగువ సంతకము చేసినవారిచే గాని లేక వారివల్ల అధికారము పొందిన మరియొకరి వల్లగాని సీలు చేయబడిన టెండర్లు తీసికొనబడును. టెండరు డిపాజిట్ క్రింద రు 125 లు ఆఫీసునందు చెల్లించి రసీదు టెండరుకు జతపరచవలెను. ఇతర వివరములు, షరతులు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

ప్రెసిడెంటు,
గోటేరు పంచాయితీ.

(Continued in next Column)

(Continued from previous Col.)

(Continued in next Column)

క్రీడారంగం:

నాయుడు బలాలకు ఫుట్ బాల్ ట్రోఫి

బెంగాల్ పై (1-0) విజయం

కాలికట్, ఫిబ్రవరి 9: గత రెండేళ్లుగా ఛాంపియనులైన బెంగాల్‌ను ఒకేఒక గోలుతో సర్వీసెస్ ఓడించి సంతోష్ ట్రాఫీని, తద్వారా జాతీయ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్‌ను సాధించింది.

సాయుధబలాల జట్టు ఈ టోర్నమెంటులో పోటీ చెయ్యగా ఎటూ గోలుకాక "డ్రా"గా సమాప్తమైనది. నేటి సాయంకాలం తిరిగి ఆడగా ఒక్క గోలుతో సర్వీసెస్ గెలుపొందింది. ఆట రెండవభాగం 28 వ నిమిషంలో సర్వీసెస్ రైట్ ఎక్స్‌ట్రీమ్ శ్రీ షెర్మన్ ధాపర్ ఆ గోలు చేశారు. మొత్తం పోటీలో ఆయనే బెంగాల్‌కు తేరగ పేరుగు పుట్టించారు. సాయుధబలాల జట్టు ఎక్కువగా ఆత్మరక్షణకే (డిఫెన్సివ్ ప్లే) ప్రాధాన్య మిచ్చింది.

బెంగాల్ ఆటగాళ్ళు దగ్గర దగ్గరకు బంతి అందియుకోనేవారు. సర్వీసెస్ గోలువద్దకూడా అలానే ఆడేపరికి సర్వీసెస్ డిఫెండర్‌లు మూకఉమ్మడిగా వెళ్ళి ఎదిరించి కృతకృత్యు లయ్యేవారు. బెంగాల్ ఆటగాళ్ళు ట్రోఫీ ఫార్వర్డ్‌లకు సర్వీసెస్ డిఫెండర్‌లను మించిపోయారు. గ్రేట్ ఈస్టర్న్ రైల్వే జాతీయ ఫుట్ బాల్ టోర్నమెంటులో బెంగాల్‌ను ఓడించిన సర్వీసెస్ నేటి పోటీలో బెంగాల్‌ను కూడా ఓడించింది.

నేటి పోటీలో పాల్గొన్న రెండు టీములు ఆటగాళ్ళు వీరే:

సర్వీసెస్ : తింగరాజ్ (కెప్టెన్), త్రిలోక్ సింగ్, ఆంథోనీ, విన్సెంట్ హాల్, ముంతాజ్ హుస్సేన్, దొరస్వామి, షర్మన్‌ధాపర్, జనార్దనన్, ఛాళో, ఎతిరాజ్, జయరామ్.

బెంగాల్ : ఏ. బోస్, రమ్మన్, జర్నయల్ సింగ్, అరుణ్ ఘోష్, కెంపయ్య, మహమ్మదాలీ, దీపుదాస్, రహంతుల్లా, కన్నన్, చునిగోస్వామి, (కెప్టెన్), సమాజ్‌పతి.

రిఫరీ : నటరాజ్.

లైన్స్‌మెన్ : జయరామ్, రాజప్ప.

ఉమ్రీగర్ సెంచరీ: 5 వికెట్లకు 393

ఢిల్లీ క్రికెట్ టెస్టు సరళి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: భారత్-పాకిస్తాన్ బదవ్రకిటెట్ టెస్టుపోటీలో నేడు-రెండవ రోజు-శ్రీ ఉమ్రీగర్ 105 పరుగులుచేసి ఔట్ కాలేదు. దెబ్బతగిలి విరమించిన కింట్రాక్టర్ తిరిగి ఆడి 92 పరుగులుచేసి ఔట్ అయినారు నేటికి పోటీ ఆపుచేసేసరికి భారత్ బదువికెట్లకు 393 పరుగులు గావించింది. మిల్టా 19 పరుగులుచేసి ఔట్‌కాలేదు. శుక్రవారంనాడు పోటీ లేదు.

శ్రీ ఉమ్రీగర్ కొప్పూర్, మదరాసు టెస్టులలోకూడా సెంచరీలు సాధించిన విషయం పాఠకులకు విదితమే.

శ్రీ ఉమ్రీగర్ పాకిస్తాన్‌తో పోటీ చేసినప్పుడు 1952 లో ఒకసారి 1955 లో మరొకసారి సెంచరీలు సాధించారు.

నిన్న మొత్తము 229 పరుగులు మాత్రమే భారత్ సాధించకలిగింది. మొత్తంమీద మందిఖాడిగానే పరుగులు సాగినవని చెప్పాలి.

బోర్డే 45 పరుగులకు ఔట్ కాగానే, అంతకుముందు దెబ్బతగిలి విరమించిన కంట్రాక్టర్ తిరిగి ఆటలో చేరి మరి మూడు పరుగులుమాత్రమే గావించి ఔట్ అయినారు.

నిన్న సాయంకాలం ఆట ఆపుచేసే సరికి స్కోరు వివరమిది :

(బి అనగా బౌలర్, సి అనగా తిరిగి వచ్చిన బంతి పట్టుకొన్న ఫీల్డ్‌మెన్)

భారత్ : మొదటి ఇన్నింగ్స్-ఐదు వికెట్లకు 393.

జయసింహా-బి-మహమ్మద్ ఫరూక్	27
కంట్రాక్టర్-సి-బి-ఇంతేకాబ్ అలం	92
సర్దే-సి-ఇమ్తియాజ్-బి-ఫజల్	64
మంజ్రేకర్-సి-మాధియాస్-బి-హుసేన్	18
ఉమ్రీగర్ (ఔట్ కాలేదు)	105
బోర్డే-సి-ఇమ్తియాజ్-బి-మహమ్మద్ ఫదూక్	45
మిల్టాసింగ్ (ఔట్ కాలేదు)	19
ఎక్స్‌ట్రాలు	23

వికెట్లు పడిన దశలు : 1-43, 2-150, 3-201, 4-224, 5-338.

బౌలింగ్ వివరాలు (ఓవర్‌లు, మెయిడెన్ ఓవర్‌లు, పరుగులు, వికెట్లు వరుసగా చెప్పబడినవి.)

మహమ్మద్ హుస్సేన్.	31-11-78-0
ఫజల్ మహమ్మద్	29 7-58-1
మహమ్మద్ ఫరూక్	29-1-101-2
హుసేన్ అలన్	19-5-57-1
ఇంతేకాబ్ అలం	33-6-76-1

ఆంధ్రపత్రికలో

సంగ్రహ ప్రకటనలు సర్వదా సత్వర ఫలితాలకు సహాయపడతాయి.

కావలెను

మల్లంపల్లి (కృష్ణాజిల్లా) లో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంతిబాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండరు కావలెను.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

ప్లాజా (మద్రాస్)

12 2-61 వ తేదీ ఉ॥ 10 గంటలకు

శ్రీకృష్ణతులాభారము

(తెలుగు)

నటీనటులు: రఘురామయ్య, తేలంగి, నూరి బాబు, ఎస్. వరలక్ష్మి, సూర్యకాంతం.

మద్రాసులో మొదటిసారివేసే ఉదయపు ఆట

ఉద్యోగులు కావాలి

త్వరలోవెలువడు 'ఆంధ్రవాణిజ్యం' మాసపత్రికకు "B" క్లాస్ ఏజంట్లు 15 మంది, రు 50-95+35 పై, 18-35 వయస్సు, SSLC లోపు, పైన విద్యల వారు కావాలి. సబర్మతీ సిండికేట్ (Regd) మద్రాస్-2కు రు 2 MO పంపి ఫారం, రూల్స్ పొందండి. మద్రాస్ ఇంటర్ వ్యూ వార్లీలు యివ్వబడును.

అల్ ఇండియా రేడియో : టెలివిజన్ యూనిట్

ఎఐఆర్ ఎక్స్‌పరిమెంటల్ టెలివిజన్ యూనిట్ నందు స్టాఫ్ ఆర్టిస్టుల ఖాళీలలో పనిచేయుటకుదరఖాస్తులుకోరడమైనది.

మేకప్ ఆర్టిస్టు: అర్హతలు: (i) చలన చిత్రములు స్టేజి లేక టెలివిషనుయందు మేకప్ చేయు పనియందు అనుభవము. గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూషనులు నుండి మేకప్ పనియందు డిప్లొమా లేక సర్టిఫికేటు కలిగియున్న వారికి ప్రాధాన్యత చూపబడును. (ii) చక్కగా చదువుకొనివుండవలెను. హిందీ తెలిసియుండిన మంచిది.

వార్డరోబ్ ఇన్‌ఛార్జి: అర్హతలు: (i) ఉడుపులయందు డిజైనులు వేయుట ఉడుపులను సృష్టించుట, మరియు చిత్రములయందు స్టేజి లేక టెలివిషనుయందు ఉడుపుల గడులను చూచుకొనుట. గుర్తింపబడిన ఇన్‌స్టిట్యూషను నుండి ఆటువంటి పనియొక్క డిప్లొమా లేక సర్టిఫికేటు పొందియున్న వారికి ప్రాధాన్యత చూపబడును. (ii) చక్కగా చదువుకొనివుండవలెను. హిందీ తెలిసివున్న మంచిది.

నెల జీతము : మొత్తముగా నెల జీతం రు 250-500వరకు, వ్యక్తియొక్క అర్హతలు మరియు యోగ్యతలను బట్టి ఉండును. ఇతరములయిన అలవెన్సులు ఇవ్వబడవు. పై స్టాఫ్ ఆర్టిస్టుల ఉద్యోగము 1-8 సంవత్సరముల రిన్యూయబుల్ కంట్రాక్టు పద్ధతిన ఆరునెలల ప్రొబేషనుతో వుండును. మూడునెలల నోటీసుతో ఉద్యోగమునుండి తొలగింపవచ్చును. ప్రొబేషను కాలములో అలిండియా రేడియోవారు, ఏ నోటీసు అక్కరలేక సేవనుండి తీసివేయవచ్చును. అభ్యర్థులు తమ దరఖాస్తులను, పూర్తివివరములతో—విద్యార్హతలు, అనుభవము, వయస్సు ప్రస్తుతము ఏదేని ఉద్యోగములో ఉన్నది, మరియు పూర్తి చిరునామా తెలుపుమా, అసిస్టెంటు సేక్షను డైరెక్టరు, టెలివిషను యూనిట్, ఆకాశవాణి భవన్, (రఫ అంతస్తు), పార్లమెంటువీధి, న్యూఢిల్లీ, వారికి 5-3-61 తేదీలోగా చేరునట్లు, పంపవలెను.

DA-646(1)/60

కేంద్ర జల, విద్యుత్ సంఘము

(జలవిభాగము)

భూమిని పెకలించు సాధనముల నడుపుటయందు, క్రమ స్థితిలో నుంచుటయందు శిక్షణ

1961 జూలై 1 వ తేదీనుండి ఆంధ్రప్రదేశ్, నల్గొండ జిల్లా, నాగార్జున సాగర్, సాంకేతిక శిక్షణ కేంద్రమునందు ప్రారంభింపబోవు భూమి పెకలించుటకు భారమైనసాధనములు నడుపుటయందు, క్రమస్థితిలో నుంచుటయందు, మరామత్తులయందు శిక్షణ పొందుటకై యీ క్రింది అర్హతలు గల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

అర్హతలు : అభ్యర్థులు మెట్రిక్యులేట్లుగా వుంటూ, కనీసము ఒక యేడాదిపాటు భూమి కదలించే భారమైన సాధనములను నడుపుటయందు లేక క్రమపద్ధతిలో నుంచుటయందు లేక మరామతు మరియు ఓవర్ హోలు పనులందు అనుభవముగాని లేక బొటాగుబండ్లతో పై విధమైన అనుభవముగాని పొందియుంటూ లేదికైన లేక భారమైన రవాణా బండ్లు నడుపుటకు లైసెన్సు పొంది యుండవలెను. మెట్రిక్యులేషన్ పరీక్ష కాక అంతకంటె చదివియుంటూ, పేరుగల సంస్థలలో తగినంత కౌశలము, తగువిధమైన వృత్తి లేక పరిక్రమయందు ప్రాక్టికల్ శిక్షణ పొందినవారి దరఖాస్తులు కూడా ఆలోచింపబడును.

వయస్సు : 20 నుండి 30 ఏండ్ల మధ్య వుండవలెను. కఠినమైన శరీర కష్టమునకు తగియుండవలెను. ఎత్తు 5'-6"కు తక్కువగా ఉండరాదు.

ఇతర అర్హతలు : మెకానికల్ ఇంజనీరింగు డిప్లొమా పొందియుంటూ, ప్రాక్టికల్ అనుభవము కలిగి, యీ శిక్షణ లాభము పొందగోరువారుకూడా దరఖాస్తులు చేయవచ్చును.

ఖాళీలలో 12½% షెడ్యూల్డు కులముల వారికిన్నీ, 5% షెడ్యూల్డు తెగల వారికిన్నీ కేటాయింపబడినవి. కానీ, ఈ తెగలనుండి అభ్యర్థులు రాకున్నచో - వెలకు రు 100 (ఫిక్సెడ్) స్టయిఫండు యివ్వబడును. దరఖాస్తులందు పెద్ద అక్షరములతో పూర్తి వివరములు అనగా- పూర్తిపేరు (కేపిటల్ బ్లాక్ లెటర్లలో) తండ్రి పేరు, అర్హతలు, ప్రస్తుత అడ్రసు, శాశ్వతమైన అడ్రసు, ప్రస్తుతపు ఉద్యోగం, జీతము, జీతము స్కేలు, డ్రైవింగు లైసెన్సు కలిగియున్నదీ లేదీ తదితరములు, వగయిరాలతో చేర్మన్, సెంట్రల్ వాటర్

తమిళనాడు కాంగ్రెసువారు ఆఫ్రికా నాయకులకు సన్మానంచేసినప్పటిచిత్రం. మద్రాసు ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యంతోపాటు డాక్టర్ వై. యం. దాదూ (దక్షిణాఫ్రికా భారతి కాంగ్రెసు నాయకుడు), శ్రీ వాసుమ్జీలామహీ (పాన్-ఆఫ్రికన్ కాంగ్రెసు), శ్రీ టెస్సీ సన్ మకీలానే (ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెసు), శ్రీ పెరియన్, శ్రీమతి పల్లముత్తు రామమూర్తి ప్రభృతులు దీనిలో వున్నారు.

సోవియట్ స్పుత్నిక్ పతనం

పగిలి ముక్కలైనట్లు వెల్లడి

శాంటియాగో, కాలిఫోర్నియా, ఫిబ్రవరి 9: సోవియట్ విజయ స్పుత్నిక్ అనేక ముక్కలు ముక్కలయి కక్ష్యలోంచి రాలిపోతోందని ఉత్తర అమెరికా విమాన రక్షణదళం కమాండరు జనరల్ లారెన్స్ కూటర్ క్రితం రాత్రి తెలియజేశారు.

తన ఆధిపత్యంలోవున్న కక్ష్యాంతరాల్ని గుర్తుపట్టే స్టేషన్లు పగిలిపోయిన స్పుత్నిక్ ముక్కల్ని గూడా కనుగొన్నాయని జనరల్ కూటర్ అన్నారు. వార్ హెడ్స్ (వర్జీనియా) అమెరికన్ తీరానికి 40 మైళ్ళ దూరంలో నిన్న కొన్ని గుర్తుపట్టలేని జలాంతర్గామి కనుగొనబడినదని ఆయన వెల్లడించారు. ప్రతిరోజూ ఈ గుర్తు తెలియని జలాంతర్గాములు అమెరికన్ తీరానికి దగ్గరగా పనిచేస్తున్నాయని జనరల్ కూటర్ తెలియజేశారు.

నోరాడ్ కమాండర్ల సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన సందర్భంలో జనరల్ కూటర్ మాట్లాడారు.

సహారాలో అణ్వస్త్ర ప్రయోగాలు

విరమించటానికి ఫ్రాన్సు నిర్ణయం

పారిస్, ఫిబ్రవరి 9: ఫ్రాన్సు సహారాలో ఇక అణ్వస్త్ర పరీక్షలు లేవనీ జరపదని అధికారవర్గాలవారు ఇవ్వాళ అన్నారు.

సెనెగాల్ విదేశాంగ మంత్రి డాడా థియామ్ నిన్న లాగోస్‌లో మాట్లాడుతూ, సహారాలో అణ్వస్త్ర పాటవపరీక్షలు కొనసాగించటం నుంచి తప్పదని ఫ్రాన్సుకు తాము చెప్పామనీ, ఫ్రాన్సు అందుకు వేరేస్థలం చూసుకొన్నదనీ, ఇక సహారాలో వాటిని జరపగూడదనీ అన్నారు. అదేరీతిలానే ఫ్రెంచి ప్రభుత్వం ఈ నిర్ణయం చేసినట్లు వెల్లడి అయింది.

ఇంతవరకూ ఫ్రాన్సు సహారాలోని రెగ్గాన్ ఎడారి ప్రాంతంలో మూడు అణ్వస్త్రపరీక్షలు జరిపింది. ఆఫ్రికా దేశాలు అందుకు తమ శీఘ్ర అసమ్మతిని వెల్లడించివున్నాయి.

అత్యధిక
సౌఖ్యమును నిత్యయ ముగ
నిచ్చును

కైమాక్స్
బర్నింగ్
బీడా ఫిల్టర్ సిగరెట్లలో
సీట్లను అమర్చండి
PRODUCTS
ఏ. ఆర్. అండు బ్రదర్సు,
84, సైడన్‌హామ్స్ రోడ్,
మద్రాసు - 7.
ఫోన్: 55972
తంతి: "డోర్‌విజాటో"
హెడ్ ఆఫీసు: బెంగుళూరు
ARB 1 ARUNA

మొగల్తూరు సమితి వివాదాలు రాజీ

అవిశ్వాస తీర్మానం చర్చించే సభకు ప్రతిపక్షాలగైర్హాజరు

నరసాపురం, ఫిబ్రవరి 8: మొగల్తూరు పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ మేళం మూలాస్వామిపై వచ్చిన విశ్వాసరాహిత్య తీర్మానంపై చర్చకు ఏర్పాటుచేసిన సభకు "కోరం" లేని కారణంగా అసిస్టెంటు కలక్టరు శ్రీ ఎన్. కె. మురళీధరరావు ఆ సమావేశాన్ని రద్దు చేశారు.

రాజా కలిదిండి కుమారలక్ష్మి నరశింహరాజా బహదూర్, మరి 12 గురు సభ్యులు అధ్యక్షుని పై అవిశ్వాసం తెలియజేస్తూ 9-1-61 నాటిన స్థానిక అసిస్టెంటు కలక్టరుకు నోటీసు పంపినందున మొగల్తుర్రుబ్లాక్ ఆఫీసులో నాల్గవ తేదీన అసిస్టెంటు కలక్టరు శ్రీ ఎన్. కె. మురళీధరరావు అధ్యక్షతన సభ జరిగింది. అయితే సభకు 5 గురు సభ్యులు మాత్రమే హాజరయ్యారు.

ఇరుపక్షాలు సంప్రదించుకొని సమితి అభ్యున్నతికి కలిసి కృషి చేయుటకు రాజీపడినందున ప్రతిపక్ష సభ్యులు సభకు హాజరుకాలేదని తెలియవచ్చింది.

కాంగ్రెస్ వజ్రోత్సవం

విజయవాడలో తుదిరోజు సభలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 10: భారతజాతీయ కాంగ్రెస్ వజ్రోత్సవములు జనవరి 30 నుండి ఈ నెల 5వ తేదీ వరకు యీ పట్టణంలో వైభవంగా జరిగాయి. పట్టణ కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ మరుపిళ్ళ విట్టి పర్యవేక్షణలో వివిధ మండల కాంగ్రెస్ కార్యాలయాల వద్ద ప్రముఖ కూడలి ప్రాంతాల వద్ద ప్రతిరోజూ కాంగ్రెస్ పతాకావిష్కరణలు, బహిరంగసభలు జరిగాయి.

ఆదివారం రోజున పట్టణ కాంగ్రెస్ కార్యాలయం నుండి పేరాది ప్రజలతో బ్రహ్మాండమైన వూరేగింపు జరిగింది. 75 సంవత్సరాలుగా కాంగ్రెస్ సంస్థను నడిపిన సంస్థ అధ్యక్షుల చిత్రపటాలను అలంకరించి వూరేగించారు. మొదటి, రెండవ ప్రపంచయుద్ధాలలో వ్యవసాయ రంగంలోను, పారిశ్రామిక రంగంలోను కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధించిన అభివృద్ధిని తెలియజేసే ప్రదర్శనా చిత్రరుపులను, సామ్రాజ్య విస్తరణ కాంక్షతో మిత్రద్రోహం వూరికెయ్యి భారతదేశంలో చైనా జరిపిన దురాక్రమణను కళ్లకు గట్టి నట్లుగా ప్రబోధ చిత్రమును, కాంగ్రెస్ ఎన్నికల నిమ్నమైన కాడి ఎద్దుల చిత్రపటాన్ని, ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ సాధించిన అభివృద్ధి కార్యక్రమాల వివరణను కూడా ప్రదర్శించారు. కాంగ్రెస్ సాధించిన విషయాలను శ్రీ శివపురపు కోటేశ్వరరావు వివరించారు. పటమటలంక వేణాజీ దళం, కూచిపుడి కాంగ్రెసు సేవాదళం బుర్రకథల ద్వారా ప్రజాతీపకం ప్రచారాన్ని సాగించారు.

శ్రీ మరుపిళ్ళవిట్టి, కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వెన్నపాటి రామకోటయ్య, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ముమ్మనేని వెంకట్రామయ్య, శ్రీ రాంపిల్లి సయ్యద్ అప్పులస్వామి, టి. లక్ష్మీరావు నాయుడు, కార్యకర్తలు వూరేగింపులో పాల్గొన్నారు.

పరిశ్రమలకు సహాయం

చట్టం సవరించే ఆలోచన: మంత్రి ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 9: ప్రయివేటు పారిశ్రామికులకు ఇతోధిక ప్రయోజనకారిగా వుండేందుకు, ప్రభుత్వబుణాల వినియోగంపై మరింత గట్టి తనిఖీ ఏర్పాటుకు వీలుగా "పరిశ్రమలకు ప్రభుత్వసహాయం" చట్టాన్ని సవరించే ఆలోచన కలదని చిన్న పరిశ్రమలమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ నేడు పారిశ్రామిక పరిశీలనా బృందం ఇచ్చిన విందులో అన్నారు.

ఈ బృందాన్ని ప్రభుత్వం ఉత్తరాదిన పారిశ్రామిక ప్రాంతాల పర్యటనకు గాను పంపివున్నది. ఇందులో 50 మంది వున్నారు. వారు రెండువారాలపాటు పర్యటించి వచ్చారు.

ప్రస్తుతి ఏడాది బడ్జెట్‌లో పారిశ్రామిక పరిశీలనా పర్యటనలకు రు 25 వేలు మంజూరయింది. మొదటిజట్టు గత మే-జూన్‌లో దక్షిణాది సర్యటించి వచ్చింది. ఇది రెండవది. ఇక మూడవది మార్చి ఆఖరుకు బయలుదేరుతుంది.

శరీరదానం: మెహతా నిర్ణయం

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 9: శవపరీక్షద్వారా కొత్త విషయాలు తెలుసుకొనడానికి జరిగే కృషికి సహాయపడే లక్ష్యంతో తన మరణానంతరం భౌతిక కళేబరాన్ని హాస్పిటల్‌కు తన వలించివలసిందిగా తన కుటుంబం వారిని కోరివున్నానని గుజరాత్ ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతా నేడిక్కడ తెలియజేశారు.

74 సంవత్సరాల వృద్ధుడైన డాక్టర్ మెహతా అహమ్మదాబాద్ ఆస్పత్రి శతవార్షికోత్సవాల సందర్భంగా జరిగిన శాస్త్రీయ విషయిక ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరుపుతూ పై విషయం వల్లడించారు. గుజరాత్ గవర్నర్ శ్రీ మెహదీనవాజ్ జంగ్ తన మరణానంతరం తన నేత్రాలను నేత్ర భాండాగారాని కివ్వవలసిందని ఈ వరకే ప్రకటించినట్లు డాక్టర్ మెహతా తెలియజేశారు.

మోటారు టార్చితో ఎడ్లబండి ఢీ

హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 6: ఇద్దుటికి నాలుగు మైళ్ళ దూరంలోవున్న మర్రిపూడి గ్రామంలో ఒక టాక్సీ రెండెడ్ల బండి ఢీ కొట్టుకోగా రెండు ఎడ్లు వెంటనే చనిపోయాయి. బండి ముక్కలు ముక్కలుగా విరిగిపోయింది. ఈ సంఘటన నిన్న సాయంత్రం జరిగింది.

విజయవాడలో ఉత్తరాది దక్షిణాది దొంగలజట్ల ఆరెస్టు

స్థానిక దొంగలపై కేసులు: చోరి ఆస్తి పోలీసుల కైవశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 10: ఈపట్టణంలో దొంగతనాలు చేస్తున్న ఐదుగురు ఉత్తర హిందూదేశస్థులను, ఒక కాలికట్ నివాసిని, మధురైకి చెందిన మరొకనిని ఈమధ్య పట్టణ పోలీసులు అరెస్టుచేసి, వారిపై కేసులుపెట్టారు. కోర్టులవద్ద జేబు దొంగతనాలు జరుపుతున్న వరంగల్లుజట్టును, విజయవాడ జట్టును కూడా పోలీసులు అరెస్టు చేసి, పోయినసొమ్మును వారి వద్దనుండి స్వాధీనం చేసి కొన్నారు.

ఇర్లకు కన్నాలు వేయడంలో ప్రసిద్ధి కెక్కిన కొన్ని జట్లు యీపట్టణంలో ప్రవేశించాయి. వీరిలో గతంలో 22 పార్లు శిక్ష అనుభవించిన శాకికళ జారాయణనాయర్ అనే కాలికట్ ప్రబుద్ధుడు ఉన్నాడు. తక్కినవారిలో కలుగురు బీహారీ రాష్ట్రంలోని మింఘ్యూర్ జిల్లాకు చెందినవారు. వీరిపేర్లు రాజేంద్ర ప్రసాద్, మహ్మద్ దిలార్ హుస్సేన్, ఖుద్దూస్, సంపుద్దీన్. కలకత్తాకు చెందిన నాగరాజశెట్టి, మదురైకి చెందిన షేక్ భాషాకూడా యిద్దరు కన్నాలు వేయడంలో చిక్కినవారే. పి. డబ్ల్యు. డి. వర్కుషాప్, హౌస్ ఇంజనీరు స్టోర్సులనుండి దొంగిలించబడిన రు 1800ల ఆస్తిని పోలీసులు దొంగలనుండి స్వాధీనం చేసికొన్నారు.

అలహాబాద్ నుండి వచ్చి, ఇక్కడ సైకిళ్లు దొంగతనాలు చేస్తున్న కములా ప్రసాద్ తివారీ అనే వ్యక్తినికూడా పోలీసులు యిటీవల పట్టుకుని, వాని నుండి 16 సైకిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. సైకిళ్ళ దొంగతనంలో చేరుపొందిన మరి ముగ్గురు గుంటూరు జిల్లా వారిని కూడా యీ పట్టణంలో అరెస్టు చేసి, వారి నుండి 6 సైకిళ్ళు లోబరచుకున్నారు. వీరి పేర్లు వెంటపాటి కోటిరావు, కట్టా వెంకటనారాజు, కూచిపూడి జ్ఞానానందం.

మదరాసులో రు 4 వేల విలువ గల బంగారపు వగలను దొంగిలించబడ్డాక తెరలోయిన యీ దగిరి అనే వ్యక్తిని కూడా యీపట్టణంలో పోలీసులు అరెస్టు చేశారు.

ఈ పై చర్యలకు కారకులైన పట్టణాలా అండ్ ఆర్డర్, నేర విభాగ ఇన్‌స్పెక్టర్లను పౌరులు అభినందిస్తున్నారు. కోర్టులవద్ద జేబు దొంగతనాలను అరికట్టే సంగతికు, న్యాయవాద సంఘం వారు పోలీసు వారిని అభినందించారు. అయితే పట్టణంలో భద్రతకు సంబంధించి పోలీసులు మరింత కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవలసి ఉన్నదని పౌరులు భావిస్తున్నారు.

1961లో భారతి శిక్షా చట్టము 109వ విభాగం క్రింద యీ పట్టణంలో 157 కేసులను, 110 వ విభాగం క్రింద 40 కేసులను పోలీసువారు పెట్టారు.

వ్యాగనుల సప్లయి లేక సర్కారుల్లో బియ్యం నిల్వ

35 వేల వాగన్లసరుకు మిల్లులవద్ద వున్నట్లు రాష్ట్రసంఘ కార్యదర్శి ప్రకటన

గుంటూరు, ఫిబ్రవరి 10: రెండు నెలలనుంచి కేరళ, మద్రాసు, మైసూరు రాష్ట్రాలకు బియ్యం రవాణాకు వాలిసన్న వ్యాగనుల సప్లయిలేని కారణాన సర్కారు గుడ్లాలలో ఎనుమంకి 80 వేల వ్యాగనుల బియ్యం నిల్వగా నిల్వవుండిపోయాయని ఆంధ్రప్రదేశ్ రైసుమిల్లర్ల సంఘం కార్యదర్శి శ్రీ సుంకరశివ బ్రహ్మం ప్రకటించారు.

ఆయన తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు:

"గత రెండు నెలలనుంచి బియ్యం రవాణాకు వాలిసన్న వ్యాగనుల సప్లయి లేని కారణాన వ్యాపారం స్తంభించి ప్రస్తుతం రైసుమిల్లులు మూతపడి వున్నాయి. మిల్లులకు ధాన్యం విక్రయించిన రైతులకు దాళ్వాపంట వ్యవసాయ ఖర్చులకు, శిస్తులకు డబ్బు ఇవ్వవలసిన ఇబ్బంది పడుతున్నారు. మిల్లులు మూతపడినందున కూలీలకు నిరుద్యోగసమస్య కలిగింది.

"వ్యాగనుల సప్లయిలేని కారణాన తరుగురాష్ట్రాలలో ధరలు పెరగడం, మిగులురాష్ట్రాలలో ధరలు తగ్గి ధాన్యం కొనేవాడు లేకపోవడం జరుగుచున్నది. ఈ పరిణామాలన్నీ గత రెండు నెలలుగా రైల్వే అధికారులకు, రైల్వేశాఖవారికి ఎన్నివిజ్ఞప్తులు పంపినా పరిస్థితులు చక్కబడలేదు. కనుక ప్రభుత్వం, రైల్వే అధికారులు వెంటనే తగినచర్య తీసుకొని ప్రస్తుత ప్రతిష్టంభనను తొలగించాలని కోరుతున్నాను."

మంత్రులు ప్రయాణం చేస్తున్న కార్లో పెద్ద పొగ

కాకినాడ, ఫిబ్రవరి 10: ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ అల్లూరిసత్యనారాయణరాజు ఇక్కడ నుంచి విశాఖపట్టణం వైపు వెడుతూ వుండగా, వారు ప్రయాణం చేస్తున్న కారు నుంచి పెద్దగా పొగరావడంతో వారు కంగారుపడిపోయారు. పట్టణశివార్ల లోకి కారు రాగానే, పెద్దగా పొగరావడం చూచి, డ్రైవరు వెంటనే కారును ఆపివేశారు. మంత్రులు కంగారుగా కారునుంచి బయటికి వచ్చివేశారు. ఎలాంటి రుద్దుఘటన సంభవించలేదు. కొంతసేపటి తర్వాత మంత్రులు తమ ప్రయాణాన్ని కొనసాగించారు. స్వ. వి.

పుల్లేటికుర్రు తపాలా ఆఫీసు

యుంగంపి, జనవరి 24: పుల్లేటికుర్రు గ్రామంలోని బ్రాంచి పోస్టాఫీసును సబ్-పోస్టాఫీసుగా ఇటీవల మార్చారు. ఈ సబ్-పోస్టాఫీసుకు అమలాపురం పోస్టల్ ఇన్‌స్పెక్టరు శ్రీ లాకిళ్ళ బాపిరాయ్య ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో శ్రీ మంత్రి ప్రగడ వెంకటసత్యశ్రీ రామచంద్రమూర్తి తేనీటి విందు చేశారు. అంబాజీపేట సబ్-పోస్టాఫీసుకు బ్రాంచి ఆఫీసుగా వున్న పుల్లేటికుర్రు ఆఫీసు నేదునూరు, ముక్కామల మొదలైన గ్రామాలకు సబ్-ఆఫీసుగా వుంటుంది.

ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణం

ఉంపుడు కత్తెలు వద్దే ఉద్యోగాలకు ఉద్వాసన

కర్నూల్, ఫిబ్రవరి 8: పనికిరాని యూ ప్రభుత్వం తన ఉద్యోగులందరిలో అవసరమైన నిర్మాణాలకు పనుపట్టింది.

రాష్ట్రంలోని కొందరు ఉద్యోగులకైతే ఒకటికంటే ఎక్కువ మందిని గాని ఉంపుడు కత్తెలను ఉంచుకొన్నట్లయితే మార్చి 10వ తేదీకి వారి ఉద్యోగాలు ఊడిపోతాయని ప్రకటించింది.

అన్యాయంగా ఆర్జించేవారికి భార్య వేకాక, ఇతర స్త్రీలను కూడా పోషించగలవనే వుద్దేశంతో, అటువంటి వారెందరున్నారో తేలకుండేలా తగ్యాప్తి చేయిస్తోంది.

అవినీతి పరులైన కొందరిని ఉద్యోగులనూ తీసివేయాలని కొన్ని వేల మంది పౌరులు ఇటీవల ఒక ప్రదర్శనం జరిపి కోరారు. ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొనటానికి అదికూడా దోహదమైంది.





గంటల పంచాంగం

కార్యరినామ సం॥ మాఘ బ॥ ఏకాదశి
1961 సం॥ ఫిబ్రవరి 11 శనివారం
ఈ॥ ఏకాదశి రా. 8-28; జ్యేష్ఠ ఉ. 8-16, మూల తె. 6-18 వర్జ్యం ప. 8-35 ల 5-8 కు; వర్జ్యం తె. 4 45 ల 6-13 కు.
బ॥ ద్వాదశి ఫిబ్రవరి 12 ఆదివారం
ఆ॥ ద్వాదశి రా. 12-19; పూర్వాషాఢ రా. 8-45; వర్జ్యం ప. 2-50 ల 4 16కు.

ఆంధ్రపత్రిక

ఒకుదేయని యొనరించిన
పరక్షర భుజీయము తన మనంబున కగుదా
కొరుంతం పని సేయుటనికి
పరాయణము పరమధర్మపథముల్ తెల్లన్
(మహాభారతము)

కార్యరినామ సం॥ మాఘ బ॥ ఏకాదశి
శనివారం

బొగ్గు నిలవలు

సింగరేణి బొగ్గుగనుల కార్మికులు ఈ మధ్య సమావేశమై తగినన్ని వాగన్లు లేనికారణం చేత ఇల్లెందు, బెల్లంపల్లి, కొత్తగూడెం మొదలైనప్రదేశాలలో దాదాపు 60 వేల టన్నుల వరకు బొగ్గు నిలవవుండిపోయి నందుకు తమ ఆందోళనను వ్యక్తపరిచారు. తగినంతగా బొగ్గు సప్లయిగాక, ఒకవైపు కొన్నిచోట్ల కర్మాగారాలను మూసివేయడమో, పని తాత్కాలికంగా నిలిపివేయడమో సంభవిస్తుంటే, నిలవవున్న బొగ్గును ఆప్రాంతాలకు రవాణా చేయడానికి కావలసిన వాగన్లు అందకపోవడం విచారకరమైన విషయమనికూడా వీరు మధ్యమండల రైల్వే అధికారులకు తెలియజేశారు. అవసరమైన వాగన్లను శీఘ్రమే సప్లయిచేయవలసిందని విజ్ఞప్తి చేశారు. రవాణాగాక బొగ్గునిలవలు పెరిగిపోతున్నవన్న విషయంలో సందేహంలేదు. ఈ విషయాన్ని రాష్ట్రప్రభుత్వంకూడా రైల్వేబోర్డు దృష్టికి తెచ్చి తక్షణమేఅవసరమైనచర్యలు తీసుకోవలసిందని ప్రత్యేకంగా కోరడంకూడా జరిగింది. ఈవిధంగా బొగ్గు నిలవవుండిపోవడం ఒక్క ఆంధ్రలో మాత్రమే కాదు; అహమ్మదాబాద్, సూరత్, ఝరియా మొదలైన చోట్లకూడా బొగ్గు నిలవ వుంటున్నట్లు ఈ మధ్య వార్తలు వచ్చాయి: పరిశ్రమలలో అధికోత్పత్తి సాధించాలనే లక్ష్యంతో పనిచేసి తృతీయ ప్రణాళికను ఉపక్రమించవలసిన ఈ తరుణంలో ఆయాపరిశ్రమలకు కృతకంగా బొగ్గులోపం కల్పించడం విచారపడవలసిన విషయం; తగినంతగా సరుకులేక ఈ ఆటంకం ఏర్పడితే అదొక పద్ధతిలో వుంటుంది; ఇప్పటి పరిస్థితి ఆ విధమైనది కాదు; సరుకు వుండగా ఈ విధమైన చిక్కు ఏర్పడుతున్నదంటే దాని నివారణకు మార్గమేమిటో అవశ్యం ఆలోచించవలసిందే.

రైల్వేబోర్డు అధ్యక్షుడు శ్రీ కర్నాల్‌సింగ్ మొన్న జరిపిన పత్రికాప్రతినిధుల గోష్ఠిలో బొగ్గునిల్వల పరిస్థితిపై తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. సింగరేణిప్రాంతాలలో బొగ్గును వాగన్లకు ఎత్తడంలో జరుగుతున్న లోపంవల్లనే సరుకు నిలవ వుండిపోతున్నట్లు వీరి ప్రకటన స్పష్టపరుస్తున్నది. ఈమధ్య ఆదివారాలలో వాగన్లకుసరుకు ఎత్తని కారణాన మిగిలిపోతున్నదని వీరి వాదన.

1960-61 లో దేశంమొత్తం మీద వివిధ రైలుమార్గాల ద్వారా 4 కోట్ల 20 లక్షల టన్నుల బొగ్గు రవాణా అయిందనీ, ఉక్కుకర్మాగారాలకు గాక ఇతరప్రాంతాలకే అదనంగా 10 లక్షల టన్నులు చేరిందనీ శ్రీ కర్నాల్‌సింగ్ ప్రకటన వివరిస్తున్నది. బొగ్గు నిలవవుండడం వాగన్లు లేని కారణం చేత మాత్రం కాదని వీరి ప్రకటననుబట్టి అర్థమవుతున్నది. ఆంధ్రప్రాంతానికి సంబంధించి నంతవరకు గనులవద్ద బొగ్గు నిలవవున్నమాటను వీరుకూడా కాదనడంలేదు. వారంలో ఏడు రోజులు పని ఇదివరకుజరిగినట్లు ఇప్పుడెందుకు జరగడంలేదో బోధపడదు.

పరిస్థితి ఈ విధంగా వుంటే గనుల నిర్వహణోద్యోగులు ఎందుకు పూరుకోవలసివచ్చిందో కూడా అర్థం కాదు. ఏది ఏమైనప్పటికీ, సరుకు సత్వరమే రవాణాకావడానికి కావలసిన ఏర్పాట్లు చేయవలసిన బాధ్యత అటు రైల్వేబోర్డుమీదా, స్థానికాధికారులమీదా సమానంగా వున్నది. ఇటువంటిపరిస్థితి పునరావృతం కాకుండా వుండాలంటే, తగిన కట్టుదిట్టాలు చేయడమే కాక, నేటిపరిస్థితికి దారితీసిన కారణాలను సమగ్రంగా విచారణ చేయించడం కూడా ఎంతైనా అవసరం.

కమ్యూనిస్టుల సమావేశం

కొన్ని సమస్యలపై విభేదాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది. 5 రోజులపాటు ఈ సమావేశం జరుగుతుంది. పార్టీ వాయకులలో ఐకమత్యం లేదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఫిబ్రవరి 15 న లేదీనుంచి యిక్కడ జరుగనున్న పార్టీ జాతీయసమితి పరిశీలనకు, వచ్చే ఏప్రిల్‌లో విజయవాడలో జరుగనున్న పార్టీ మహాసభ పరిశీలనకు ముఖ్య పత్రాలను కార్యవర్గం సిద్ధపరచవలసివుంది.

చైనా-భారత సరిహద్దు వివాదంపైన నెహ్రూ ప్రభుత్వంపట్ల అనుసరించవలసిన వైఖరిపైన, అమృత్‌సర్ సూత్రావళిపైన (పార్టీ పార్లమెంటరీ విధానాన్ని అనుసరించాలనే సిద్ధాంతంపైన) పార్టీ నాయకులలో తీవ్రవిభేదాలు ఏర్పడివున్నట్లు తెలుస్తున్నది.

బెంగాల్ పార్టీ చైనా వైఖరిని బలపరుస్తూ వున్నది. పైగా పార్లమెంటరీ పద్ధతిపై కాక మూకచర్యలపైన బెంగాల్ యూనిట్ నుంచి నమ్మకంవున్నట్లు తోస్తున్నది.

శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలోకల ఆంధ్రవర్గానికి పార్టీ అగ్రనాయకుల ప్రసుత విధానాలు రుచించడంలేదని, కేంద్రనాయకత్వంకంటె బెంగాల్ వర్గం అభిప్రాయాలకు దగ్గరగా ఉంటున్నారని తెలియవచ్చింది.

వచ్చే సాధారణ ఎన్నికలలో ఇతర పక్షాలతో పొత్తు ఎంతవరకు వాంఛనీయం అన్న విషయంకూడా న్యూఢిల్లీ సమావేశంలో చర్చించబడనున్నవి.

ప్రపంచ ఆరోగ్య సంస్థకు 48 లక్షల డాలర్ల విరాళం

—1961 కి అమెరికా నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి: 1961 లో మలేరియా నిర్మూలన, నీటిసరఫరా అభివృద్ధి, వైద్య పరిశోధనా అభివృద్ధికార్యక్రమాల నిమిత్తం ప్రపంచ ఆరోగ్యసంస్థకు 4750 వేల డాలర్లను అమెరికా విరాళంగా ఇవ్వదలచిందని పథ్నాలుగవ ప్రపంచ ఆరోగ్యసమావేశంలో అమెరికా ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ యల్. ఇ. బర్న్స్ నేడు వెల్లడించారు. వెనుకబడినదేశాలలో మరింతగా అభివృద్ధి కృషిజరగడానికి ఈ సంస్థకు తమ వేశం ఎక్కువగా సహకరించగలదని హామీ నిచ్చారు. సంస్థ పాలక మండలిలో నూతన ఆఫ్రికన్ రాజ్యాలకు సముచిత ప్రాతినిధ్యం లభించాలని నూచించారు. సంస్థ డైరెక్టరు జనరల్ కొంగోకు చేస్తున్న సహాయం తీరును ప్రశంసించారు.

ఈ సంస్థకు రాజకీయాలతో ప్రమేయం ఉండరాదని, కేవలం ఒక వైద్య సేవా సంస్థగా వ్యవహరించాలని బ్రిటిష్ ప్రతినిధి శ్రీ గాడ్‌బర్ సలహాఇచ్చారు. 1963 లో తమదేశంలో సమావేశం జరపమని అర్జెంటీనా ప్రతినిధి కోరారు.

సంస్థ ప్రారంభసమావేశం నేడు ముగిసింది. ముఖ్యమయిన సంఘాలు రేపటి నుంచి సమావేశాలు ప్రారంభిస్తాయి.

భారత అవసరాలు:

టాండన్ వివరణ

నేటి ముగింపు సమావేశంలో భారత ప్రతినిధి శ్రీ బి. ఆర్. టాండన్ మాట్లాడుతూ భారత దేశంలో త్రాగునీటి సరఫరాకు ఒక సమగ్రపథకం రచించి అమలు చేసేందుకుగాను ద్రవ్య, తదితర సాధనాల, సహాయం అందజేయాల్సింది గాను, అందుకు తగు ఆలోచనలు చేయాలని కోరారు. సాంకేతిక సహాయం అంతగా అవసరంలేదన్నారు. అగువుకొలు వస్తుందం, లేదా బ్యాంకు ఋణాలు, వంటివి ముఖ్యావసరమని తెలిపారు. తృతీయ ప్రణాళికలో మూడవ వంతు ఆరోగ్యసంరక్షణకే కేటాయించబడినట్లు వెల్లడించారు. మలేరియా నిరూలనకు ఇక్కడ జరిగేటంతటి భారీ కార్యక్రమం మరేదేశంలోనూ అమలు చేయటంలేదని, తన స్వంతనిధులనుంచే భారతదేశం ఇందుకు 20 కోట్ల డాలర్లు వెచ్చించిందని చెప్పారు. పురుగుల్ని చంపే మందులు, మలేరియా నిరోధక మందులు, విరివిగా తయారుచేసేందుకు పరిశోధన కార్యక్రమాల నిమిత్తం పెద్ద ఎత్తున ఈ సంస్థ తోడ్పడాలని కోరారు. ఫైలేరియాసిస్, కలరా, క్షయ, సమస్యలపట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని కోరారు. మశూచి నిరోధానికి టీకాలు వేయడం వచ్చే మూడేళ్ళలోను దేశమంతటిలో పూర్తి కాగలదని వివరించారు.

గాంధీజీ పద్ధతుల బోధన

వోవర్డ్ విశ్వవిద్యాలయంలో వచ్చే ఏడాది ఏర్పాటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: వోవర్డు విశ్వవిద్యాలయంలోని మతశాఖ విభాగంలో వచ్చే సంవత్సరంనుంచి గ్రాడ్యుయేటు కోర్సుతో సమానమైన క్రొత్త కోర్సు ప్రవేశపెడుతున్నారు. భారతదేశ స్వాతంత్ర్య సముపార్జనలో మహాత్మా గాంధి అనుసరించిన శాంతియుత సహనపద్ధతులు, కుశాగ్రబుద్ధి విశేషాలను ఈ కోర్సులో విద్యార్థులకు బోధిస్తారు.

ఆఫ్రికాలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయంలో 5,000 మంది వున్నారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు, శ్రీ విలియం స్టాబర్ట్ సెల్సన్ ఈ కోర్సును బోధిస్తారు. సాంఘిక దోషములను సరిదిద్దే ప్రయత్నంలో చరిత్ర, అహింసాధర్మాలను ఆమూలాగ్రంగా పరిచయం చేసుకోవటమే ఇందులో ఆశయమని వారు వెల్లడిచేశారు. శ్రీ సెల్సన్ భారతదేశాన్ని మూడుసార్లు సందర్శించారు.

కాన్పూర్, ఫిబ్రవరి 9: గత సాయంత్రంనుంచి విపరీతంగా చలి వేసినందున కాన్పూరులోను, పరిసర ప్రాంతాల్లోను 6 మంది మరణించినట్లు వార్తలందాయి.

పశ్చిమ బెంగాల్ శాసన మండలి

అభిశంసన తీర్మానాలటంటి: బి. సి. రాయ్ జవాబు

కలకత్తా, ఫిబ్రవరి 10: బెరుబారీ బదిలీ, ఉపాధ్యాయుల సమస్యలు, ఈ రెంటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వ చర్యను అభిశంసించే రెండు ప్రతిపక్ష తీర్మానాలను 45-19, 45-18, వోట్ల తేడాతో శాసనమండలి నేడు నిరాకరించింది.

చర్చకు శ్రీ బి. సి. రాయ్ సమాధానమిస్తూ బెరుబారీపై పాకిస్తాన్ వాదనకు బలంలేదనే ప్రభుత్వాభిప్రాయమని ఆ సంగతి అందరికీ తెలుసనీ చెప్పారు. నెహ్రూ-నూన్ ఒప్పందానికి పశ్చిమ బెంగాల్ అధికారుల బాధ్యతేమీలేదని అంతా తమదేనని అంటూ శ్రీ నెహ్రూ ఇదివరలో ఇచ్చిన సమాధానం ప్రస్తావించారు.

నీటిసరఫరా, పారిశుద్ధ్య పథకాలకు రు. 15 కోట్లు

తృతీయ ప్రణాళికలో 10 లక్షల జనాభామించిన నగరాలకు పంపిణీ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 10: తృతీయ ప్రణాళికలో నీటిసరఫరా, పారిశుద్ధ్య పథకాలకు ప్రణాళికాసంఘం 15 కోట్లు కేటాయించేసూచన వున్నదనీ 10 లక్షలజనాభాకు మించిన పెద్ద కార్పొరేషన్లకు ఈ సొమ్మును పంచుతారని హైదరాబాదు నగరపాలక సంఘ మేయరు శ్రీ వేదప్రకాశ్ దుసాజ్ నిన్న సాయింత్రం విలేఖరులగోష్ఠిలో తెలియజేశారు.

పథకాలు త్వరగా అమలుచేసేందుకు శాసనబద్ధమైన స్వతంత్ర సంఘాలను స్థానికులు ఏర్పరచాలని జరుగుతుందని చెప్పారు.

శ్రీ దుసాజ్ బొంబాయిలో జరిగిన పురపాలక సంఘాల సభ్యుల సమావేశంలో పాల్గొనివచ్చారు. ప్రభుత్వాన్వేషణలో జరిగే స్వాగత సత్కార సభలలో ముఖ్యమంత్రి తరువాత ప్రాముఖ్యం మేయర్లకే ఇవ్వాలని, ఢిల్లీలో అయితే ప్రధాని తరువాత స్థానంఇవ్వాలని, సమావేశం సిఫార్సు చేస్తుందని శ్రీ దుసాజ్ వివరించారు. ఇంకా ఇలా అన్నారు!

"పరిపాలనలో కొందరు సభ్యులు కల్పించుకు నే మాట నిజమే. ఈ విషయమై సహచరులకు నేను చెప్పాను. చట్టంలో వివిధ వర్గాల అధికారాలు స్పష్టంగా నిర్వచించారు. వాటికనుగుణంగా వ్యవహరించే పేచీలు రావు. ఒకవేళ అట్టిజోక్యాలువున్నా అది ప్రారంభదిశలోనే ప్రజాస్వామ్య పద్ధతులు బాగా బలపడితే ఇవి సర్దుకుపోగలవు."

"పురపాలక సభ్యులు తమ హోదాకు తగ్గట్లుగా వ్యవహరించేందుకు వారికి ఇతోధిక సౌకర్యాలు కల్పించేవిషయం ప్రభుత్వంతో చర్చించబడగలదు."

"కార్పొరేషన్లకు ప్రత్యేకంగా పోలీసుదళం వుండాలని సమావేశం సిఫార్సు చేసింది. ఆయాశాఖలు తమ కర్తవ్యాలు నిర్వర్తించేందుకు ఇవి తోడ్పడతాయి."

"కార్పొరేషన్ నిర్వహణపై పరిపాలనకు సంబంధించిన అదుపాజ్ఞలు విధించే అధికారాలు మేయర్లకివ్వాలని నిర్ణయించారు."

"అ. భా. మేయర్ల మహాసభ ఏర్పాటుకు నిర్ణయించాం. బొంబాయి, ఢిల్లీ, మద్రాసు, కలకత్తా, కాన్పూరు మేయర్లతో ఒక ఉపసంఘం ఇందుని మిత్తం వివరాల రచనకు నియమించారు."

సచివాలయ కొత్త భవనం

అంచనాల తయారీకి నిపుణుని నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: బీఎంపేటలో క్రొత్త సచివాలయ భవనాల నిర్మాణానికి పథకాలు, అంచనాలు తయారుచేసే పనిని ప్రభుత్వ వాస్తుశాస్త్రజ్ఞుడు శ్రీ ఫియాజుద్దీన్, సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ వీరనాథ్ రాయ్, శ్రీ హమ్మత్ రజీ గార్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పజెప్పింది.

"బీఎంపేటలో సచివాలయ నిర్మాణస్థలాన్ని నిర్ణయించారు. సచివాలయానికి 4 అంతస్తుల భవనముండాలని ప్రతిపాదించారు. 3 వ ప్రణాళిక ప్రారంభంలో భవనాల నిర్మాణ పథకం ప్రథమ దశ అమలును ప్రారంభిస్తారు. ప్రథమ దశ భవనాల నిర్మాణానికి రూ 1 కోటి ఖర్చు వుతుందని అంచనా వేశారు.

3 అంతస్తుల భవనాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టివుండినది. కాని విమానాశ్రయాధికారుల ఆక్షేపణల దృష్ట్యా 4 అంతస్తులతోనే తృప్తిపడవలసివచ్చింది" అని అధికార ప్రతినిధి తెల్పారు.

జెట్ విమాన సర్వీస్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: బొంబాయి నుంచి టోక్యోకు రాకపోకలు సాగించే బోయింగ్ జెట్ విమాన సర్వీసుకు గత వారం ప్రారంభోత్సవం జరిగింది. దీంతో అంతర్జాతీయ వైమానిక శాఖ, ప్రపంచంలోని కొన్ని పెద్ద విమాన సర్వీసులతో, ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా పోటీచేయవలసి వుంటుందని వార్తా సంస్థ ప్రత్యేక విలేఖరి వెల్లడిచేశారు.

పరిపాలనా వ్యవస్థ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 10: పరిపాలనా సంస్కరణల సంఘ నివేదికను మంత్రివర్గ ఉపసంఘం ఈనెల 28 న చర్చిస్తుంది. ఈ ఉపసంఘం సమావేశాలు రెండు ఇదివరకే జరిగాయి. అనుసరించాల్సిన విధానాన్ని నిర్ణయించారు.

నివేదికను భాగాలుగా ఉపసంఘం విభజించింది. వాటిని పరిశీలించే టప్పుడుఆయాశాఖల అధికారులనుఆహ్వానించాలని నిశ్చయించింది. ఈఉపసంఘం లో ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, వ్యవసాయ ప్రణాళిక, ఎక్సయిజు, శాఖలమంత్రులు, ఉన్నారు.

శాఖల అధిపతులను సచివాలయ విభాగంలో కలిపివేయాలన్న సంస్కరణసంఘ సిఫార్సునుగురించి 23 న జరిగే సమావేశంలో ఉపసంఘం పరిశీలిస్తుంది.

రష్యా స్పుత్నిక్‌లో మనుష్యులు లేరు

భూమికి దిగకుండానే భస్మం: శాస్త్రవేత్త వెల్లడి

మాస్కో, ఫిబ్రవరి 10: రష్యా ప్రయోగించిన తొలి స్పుత్నిక్‌లో జంతువులుగాని మానవులుగాని వుండివుండవచ్చన్న వార్తలను ప్రఖ్యాతి సోవియట్ శాస్త్రవేత్త అలెగ్జాండ్రోవ్ లిడొలిడి సెడోవ్ ఖండించారు. ఈ ఉపగ్రహం త్వరలో వాతావరణమండలంలో ప్రవేశించి భస్మమయిపోతుందని ప్రొఫెసర్ విలేఖరితో అన్నారు. లక్ష్యానికి చాలా దగ్గరగా ఈ స్పుత్నిక్ చేరుతున్నట్లు వెల్లడించారు. ఈ స్పుత్నిక్‌ను తిరిగి భూమికి దింపే ఏర్పాట్లు ఏమీ చేయలేదని వివరించారు.

లావోస్‌కు తటస్థ రాజ్యాల బృందం

అమెరికా సుముఖత

వాషింగ్టన్, ఫిబ్రవరి 9: లావోస్ సమస్యపరిష్కారానికి వివిధ ప్రతిపాదనలను అమెరికా ఇంకా పరిశీలిస్తోందని అధికారులు నేడు చెప్పారు. తటస్థ రాజ్యాల పరిశీలకుల బృందాన్ని లావోస్‌కు పంపి పరిస్థితిని స్వయంగా చూడనివ్వాలన్న ప్రతిపాదనకు అమెరికా సుముఖంగా వున్నట్లు తెలిసింది. అంతర్జాతీయ కంట్రోలు సంఘాన్ని తిరిగి సమావేశపరచాలన్న బ్రిటిష్ సూచనను రష్యా అంగీకరించదని ఇక్కడివారి అభిప్రాయం.

మండలి కక్షల కప్పెండుకు కసవుబూ ప్రయత్నం

కాంగోలో కొత్త ప్రభుత్వం

బ్రస్సెల్స్, ఫిబ్రవరి 9: కాంగో అధ్యక్షుడు కసవుబూ గత సెప్టెంబరులో ప్రధానిగా నియమించిన జోసెఫ్ ఇలియో కొత్తగా ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినట్లు ఇవ్వాళ ఇక్కడికి ఒక వార్త వచ్చింది.

ఈ వార్త ప్రకారం, కసవుబూ, మొబుటూ ఏర్పర్చిన కమీషనర్ల మండలి రద్దు అయిపోయినట్లు ఉత్తరువు చేశారు.

శ్రీ జస్టిన్ బొంబోకో ఈ మంత్రివర్గంలో కూడా విదేశాంగమంత్రిగా వున్నాడట.

లుముంబా ప్రభుత్వంలోనూ, ఇలియో నిరుడు ఏర్పర్చిన దానిలోనూ, తర్వాతి మొబుటూ ఏర్పాటుచేసిన మండలిలోనూ కూడా బొంబోకో విదేశాంగ మంత్రిగా వున్నాడు.

మొబుటూ సైనిక పరిపాలన అంతమైందనీ, సాధారణ రాజకీయ జీవితం తిరిగి ఏర్పడిందనీ భద్రతామండలికి అభిప్రాయం కలిగించే వుద్దేశంతోనే కసవుబూ ఈ పని చేశారని లియోపోల్డ్‌విల్లోని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఈ మంత్రివర్గంలో 11మంది వుంటారని కసవుబూ ప్రకటించారు. అయితే 5 స్థానాలు ఖాళీగా వుంచారు.కటంగా, కాస్టే, కొంతగా ఏర్పాటేన లువాలుబా ఫెడరలిస్టులతో ఈ ఖాళీలను భర్తీచేస్తారని అనుకొంటున్నారు.

పార్లమెంటు సమావేశ మయేవరకూ శాసన నిర్మాణపు పనులన్నిటినీ కొత్త ప్రభుత్వమే జరుపుతుందని కూడా అధ్యక్షుడు ప్రకటించారు. ఇప్పట్లో పార్లమెంటును సమావేశపరిచే ఆలోచనే లేదనికూడా ఆయన అన్నారు. దీనిని 'తాత్కాలిక ప్రభుత్వం'గా ఆయన వర్ణించారు.

కాంగో రాజ్యాంగం ప్రకారం మంత్రివర్గానికి పార్లమెంటు ఆమోదం వుండాలనీ, ఈ కొత్త మంత్రివర్గానికి కూడా అది లేనందున దీని నియామకం న్యాయవిరుద్ధమనీ పరిశీలకులు గుర్తుచేస్తున్నారు.

ఇదిట్లావుండగా లుముంబా చంపివేయబడ్డట్లు లియోపోల్డ్‌విల్లోకొత్తగా వ్యాపించిన వదంతులు గురించి సమితి ప్రతినిధిని అడిగితే, తమకేమీ తెలియదన్నారు. అసలు ఆయన ఎక్కడ వున్నారో కూడా తెలియదనీ, అటువంటప్పుడు బ్రతికివుందీ లేనిదీ ఎట్లా తెలుస్తుందనీ ఆయన అన్నారు.

ఈ వదంతులు ముందు బ్రస్సెల్స్‌లో పుట్టాయి. అక్కడి అధికారులు వాటిని నృపపరచనూలేదు, ఖండించనూలేదు.

లియోపోల్డ్‌విల్లోని రక్షణోద్యోగులు లుముంబాను చంపివేశారన్నది అబద్ధమని గట్టిగా చెప్పారు. ప్రబలిన వదంతులపట్ల వారు చాలా ఆశ్చర్యం ప్రకటించారు.

సమాచారశాఖ ఉద్యోగి ఒకరు ఆపుకోలేక తామూ విన్నాననీ, అయితే అవి ధృవపడలేదనీ అన్నారు.

గ్రామీణ వృత్తులపట్ల ప్రభుత్వ అశ్రద్ధ

కాకినాడ చేనేత సప్తాహ సభలో విమర్శ

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, ఫిబ్రవరి 10: వైద్యం, ఇంజనీరింగ్ విద్యలకు కోట్లకొలది ధనం వ్యయపరుస్తున్న ప్రభుత్వం గ్రామాలలోని వడ్రంగి, కమ్మరి, కుమ్మరి చేనేత, చర్మకారులు రైతుల వృత్తులలోని పాంకేతిక నైపుణ్యాన్ని గుర్తించి, తగిన ప్రోత్సాహాన్ని, ఆదరణను ఇవ్వడంలేదని చేనేత నాయకుడు శ్రీ ప్రగడ కోటయ్య (ఎం. ఎల్. ఏ.) చేనేత సప్తాహవారోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "నాగార్జున సాగరం వంటి పెద్ద ప్రాజెక్టులను, పెద్ద పెద్ద ఉక్కుకర్మాగారాలను నిర్మించవచ్చు. ప్రణాళికల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాము. నిజమే. కాని ఈ ఆర్థికాభివృద్ధిని పొందింది ఎవరు? ఒక వర్గం మాత్రమే లాభం పొందింది. పేదరైతు, పేదకార్మికుడు, చేతివృత్తుల పనివారంతా యథాతథంగా వున్నారు. ఇది సమగ్రమైన అభివృద్ధికాదు. మన నాయకులు దీనిని గుర్తించాలి.

"చేతివృత్తులకు, గృహపరిశ్రమలకు ఏదో చేస్తున్నామంటూ ప్రభుత్వం అంకెలు ప్రకటిస్తున్నది. నిజానికి చేతివృత్తులపట్ల ప్రభుత్వం ఆదరణ చూపటంలేదు. ప్రభుత్వం చెబుతున్నమాటలకు చేస్తున్నదానికి సంబంధం లేకుండా వుంది."

ఉదయం చేనేతవస్త్రాల ఊరేగింపు జరిగింది. సహకారసంఘాల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ వి. కోనయ్య చేనేత సప్తాహమును ప్రారంభిస్తూ చేనేత పారిశ్రామికుల స్థితిని వివరించారు. శ్రీ అల్లక చినవీరభద్రం స్వాగతం చెప్పారు. శ్రీయుతులు కృష్ణప్రభ్మశాస్త్రి, కొమాండూరి శేషగోపాలాచార్యులు ప్రసంగించారు. సాయంకాలం సభకు శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షతవహించారు. శ్రీ అల్లక వీరభద్రం వందన సమర్పణచేశారు. మహిళాసమాజం వారి ఆధ్వర్యాన భరతనాట్య ప్రదర్శనం జరిగింది. చేనేత వస్త్రాల ప్రదర్శనం బహుజనాకర్షణీయంగా వుంది.

కాంగోసమస్యపై మండలి పరిశీలన

ఐక్యరాజ్యసమితి, న్యూయార్క్, ఫిబ్రవరి 9: సోమవారం జాతి భద్రతామండలి కాంగో సమస్యను తిరిగి పరిశీలిస్తుందని నేటి రాత్రి యిక్కడి ప్రకటించారు. భద్రతామండలి సభ్యుల సంప్రతింపుల అనంతరము ఈ ప్రకటన వెలువడింది.

లేఖలు:

ఆరోగ్యమంత్రి స్వస్థలం విజయనగర అనారోగ్యం

ఆర్యా!

పారిశుద్ధ్యం, మురుగునీటి పారుదల, మంచినీటి సప్లయిలలో ఒకనాడు ఆంధ్రదేశంలోనే తలమానికమవదగిన ప్రథమ తరగతి పురపాలక సంఘమైన విజయనగరం, ఈనాడు అధ్వాన్నస్థితిలో ఉన్నదని తెలుపుటకు సిగ్గుపడుతున్నాను. 'యమునింటిలోనే పుత్రశోక మన్నట్లు, రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి స్వస్థలమైన విజయనగరములో ఎనిమిది నెలలుగా హెల్త్ ఆఫీసరు లేకపోవుట గమనించదగినది.

మెయిన్‌రోడ్డుతోసహా అన్ని వీధులు చెత్తా, చెదారంతో నిండివుంటాయి. పారే వారు, రోడ్లు వూడ్చేవారిని పరిమిత అజ్మాయిషీలేదు. ప్రజలకు కనీస పారిశుద్ధ్యమైన పారిశుద్ధ్యము, మంచినీటి సప్లయికూడా తృప్తికరంగాలేవు. వన్నులు నానాటికి సామాన్య ప్రజలు భరించలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇక విజయనగరంలో బహుశః ఏ పట్టణంలోని వివిధ్ర వద్దతి ఒకటి ఉన్నది. పట్టణంలో కొన్ని రోడ్లు విజయనగరం సంస్థానం వారివి. మరికొన్ని పురపాలక సంఘం వారివి, ఇంకా కొన్ని పైవేస్ డిపార్టుమెంటు వారివి. ఈ ముగ్గురి అజ్మాయిషీలో రోడ్లు బాగా పడేదెవ్వడు? పురపాలక సంఘంవారు ప్రతీ ఇంటిమండి వన్ను తీసుకొనడంలో ఎట్టి తారతమ్యం చూపించరుగాని కొన్ని ప్రాంతాలలో రోడ్లు ఎట్టి మరామత్తు చేయక 'ఇది నంస్థానంవారి అజ్మాయిషీక్రింద ఉన్నది. మాకు తెలియదు' అన్నుకుంటున్నారు.

ఇక బస్సుస్టాండు చుట్టుప్రక్కల పెంటకు వ్యతిరేకత్తచేదారంతా నింపివేస్తున్నారు. చక్కటి మైదానములకు కంచెగాని, ఆవరణగాని లేకపోవడం చేత 'పబ్లిక్ లేవరేటరీల'గా ఉపయోగించబడుతున్నాయ్. మెయిన్‌రోడ్డుపై, ముఖ్య ప్రదేశాలలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయలేదు. వేల సొమ్ము ఖర్చుచేసి నిర్మించిన 'ఓపెన్ ఎయిర్ థియేటర్'ను ఉపయోగించే నాథుడే లేడు!

ఇక మంచినీటి సప్లయి ఏటికి తగినట్టుగానే ఉన్నది. కుళాయిలు ఎప్పుడు పడతాయో, ఎప్పుడు నిల్చిపోతాయో పరమాత్ముణ్ణికైనా చెప్పడం కష్టమే! వీధి దీపాలు అముదం దీపాలకంటె కూడా కాంతి విహీనంగా ఉంటాయి. ముఖ్యకూడలిలో దీపాలు పోయినా కూడా నెలలతరబడి సరిచేయరు.

పురపాలక సంఘ సభ్యులు ముఠాలు, కుల బేధాలు, రాజకీయాలలో మునిగి ఏ ఒక్క ప్రాంతాన్ని కూడా అభివృద్ధి జరుగనీయక అవరోధం కలిగిస్తున్నారు. ఇట్టి సంకట పరిస్థితులలో కొన్ని పట్టణాలలోవలె ప్రభుత్వం పురపాలక సంఘాన్ని రద్దుచేసి 'స్పెషల్ ఆఫీసర్'ను నియమిస్తే, పట్టణం అభివృద్ధి ఎలావున్నా ప్రజలు కనీస సౌకర్యాలనైనా పొందగలరని, ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని గుర్తించగలదని ప్రార్థిస్తున్నాను.

—జె. ద్వారకా (విజయనగరం.)

* * *

సర్వాపురం ఆసుపత్రికి రేడియోగ్రాఫర్

ఆర్యా!

సర్వాపురం ఆసుపత్రిలో ప్రజల నిరాశాలతోను, ప్రభుత్వ సహాయంతోనూ ఇరవై వేల రూపాయలు వెచ్చించి సాధించిన ఎస్సారే యంత్రం, రేడియోగ్రాఫర్‌లేని కారణంగా మూలపడియున్నది. 1958 నుంచి రేడియోగ్రాఫర్ నియమించనందున ఆ యంత్రం పని చేయడంలేదు. ఆ యంత్రం పని చేయకపోవడం వల్ల 80 మైళ్ళదూరంలో వున్న ఏలూరు ఆసుపత్రికి వెళ్ళవలసి వస్తున్నది. దీనివలన ప్రజలు చాలా యిబ్బందులకు లోనగుచున్నారు. కాబట్టి ఇప్పటికైనా ప్రజల కష్ట నష్టములను గుర్తించి వెంటనే సర్వాపురం ఆసుపత్రిలో "రేడియోగ్రాఫర్"ను నియమించవలసినదిగా ప్రభుత్వం వారికి మనవి చేస్తున్నాము.

—వేగి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి, నటరాజ ఆర్టు థియేటర్స్, (పిఠాపురం)

* * *

రేడియోలో తెలుగు రికార్డులు

నేడు మనము రేడియోల ద్వారా తెలుగు సినిమా రికార్డులను అత్యల్పముగ వినుచున్నాము. మూడుకోట్లకుపైగా జనసంఖ్యగల ఆంధ్రప్రదేశ్‌నందు రోజునకు ఒక్కగంట సేపయినా తెలుగు రికార్డులు లేకుండుట శోచనీయము. ప్రక్క మద్రాసు రాష్ట్రమందు రోజునకు దాదాపు మూడు గంటలపాటు రికార్డులు వినుచున్నారు. ఇంకను సీలోన్, బొంబాయి మొదలగు ప్రాంతాలనుండి వారి భాషలో ఎక్కువ క

నాగార్జునసాగర్:

ప్రత్యేక రకం ఉక్కు సరఫరా ఆవశ్యకత

ఢిల్లీ అధికారులతో చర్చలకై చీఫ్ ఇంజనీరు ప్రయాణం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 10: నాగార్జునసాగరు ప్రాజెక్టుకు అవసరమయిన ప్రత్యేక రకం ఉక్కును సరఫరా చేసే విషయమై భారత ప్రభుత్వాధికారులతో చర్చించేనిమిత్తం నాగార్జునసాగరు ప్రాజక్టు కంట్రోలు బోర్డు తన చీఫ్ ఇంజనీరు శ్రీ జాఫరీ అలీని ఢిల్లీకి పంపిందని అధికార ప్రతినిధి నేడు వెల్లడించారు.

"బ్రిడ్జి నిర్మాణానికి రు 1 కోటి అవుతుంది. దీనికి చాలా ఉక్కు కావాలి. రెండుషిఫ్టులుగా విభజించబడే ప్రత్యేకరకమయిన ఉక్కు అది. మామూలురకం కాదు. ఈ షిఫ్టుతో పంతెన నిర్మాణం సాగుతుంది. ఇవి దేశంలో దొరికేవి కావు గనుక ఇంతవరకు మాకు అందలేదు." అని వివరించారు.

ఈ ఉక్కు షిఫ్టుసరఫరా గురించి ఢిల్లీలో శ్రీ జాఫరీ అలీ చర్చించారు. ఇవి అత్యావశ్యకం కూడాను. అసలు ఈ ఉక్కు, ఇనుము కొరతగురించి జనవరి ఆఖరువారంలో కంట్రోలుబోర్డు చర్చించింది. ప్రాజక్టుపనులు త్వర త్వరగా జరగడానికి వెంటనే వాటిని సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. బ్రిడ్జి చాలా ముఖ్యమనికూడా గుర్తించింది.

ఆర్థికశాఖ మాజీ కార్యదర్శిపై విచారణ

కేంద్రానికి రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: ఆర్థిక శాఖ మాజీ కార్యదర్శి, ఇటీవలి వరకు సింగరేణి బొగ్గుగనుల డైరెక్టరుగా వుండిన శ్రీ సి. దామోదర రెడ్డిపై చేసిన ఆరోపణల విచారించేందుకు కేంద్రప్రభుత్వాధికారిని నియమించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

1955 లో సిర్పూర్ పేపరు మిల్లుల వాటాలు అక్రమంగా విక్రయించాడనే ఆరోపణపై శ్రీ దామోదర రెడ్డిని సస్పెండు చేశారు. సిర్పూర్ పేపర్ మిల్లుల వాటాల విక్రయ ఫలితంగా వెనుకటి హైదరాబాద్ ప్రభుత్వానికి సుమారు రు 7 లక్షలు నష్టమొచ్చింది.

కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖకు చెందిన ప్రత్యేక పోలీసుశాఖ, నేర పరిశోధకశాఖ అధికారి శ్రీ రెడ్డిపై చేసిన ఆరోపణల దర్యాప్తుచేశారు. శ్రీ దామోదర రెడ్డి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఫౌసాగ పతనం

విక్టుంతియన్, ఫిబ్రవరి 9: జార్జ్ మైదానంలో 'ఫౌక్ మాహాన్' కు తూర్పుగా 10 కిలో మీటర్ల లో వున్న ఫౌసాంగ్ స్థావరాన్ని (లావోస్) బాన్ ఓమ్ ప్రభుత్వ దళాలు ఆక్రమించుకున్నవని లావోస్ విదేశాంగ మంత్రి శ్రీ సౌరావాంగ్ సౌరాసింగ్ నేడిక్కడ చెప్పారు.

"కీలక ప్రాయమైన జార్జ్ మైదానంను, క్వీంగ్ ఖోవాంగ్ నగరంను తిరిగి ఆక్రమించుకు నేందుకు లావోస్ ప్రభుత్వ మితవాద దళాలు చేసిన ప్రయత్నం ఫలించలేదు" అనిహనాయ్ రేడియో పేర్కొన్నది.

"బాన్ బాన్, బాన్ లు, బాంఖీ ప్రాంతాలను ప్రభుత్వ దళాలు తమ వశం కున్నవి. తీవ్రవాద గోరిల్లా దళాలు లువాంగ్ ప్రభాంగ్ రాష్ట్రంలోని దక్షిణప్రాంతంలో మితవాద దళాలను ముప్పుతిప్పలు పెడుతున్నవి. క్వీంగ్ ఖోవాంగ్ రాష్ట్రంలోని ప్రభుత్వ దళాలను హనపతి దళాలు పూర్తిగా చుట్టుముట్టాయి" అని హనాయ్ రేడియో కేంద్రం ప్రసారం చేసింది.

కటాంగా దళాల నిరాయుధం

షోంబే హెచ్చరిక

న్యూయార్కు, ఫిబ్రవరి 9: కటాంగాలో పోలీసులను, సాయుధదళాలను బలవంతంగా నిరాయుధం చేస్తే పూర్తి కాలం పనిపాటలుగల కార్మికులకు దెబ్బ తగుల్తుందని, పారిశ్రామిక ఉత్పత్తి పడిపోతుందని అధ్యక్షుడు శ్రీ షోంబే సమితి కార్యదర్శిని హెచ్చరిస్తూ ఒక లేఖ వ్రాశారు. తిరుగుబాటుదారులను, బహిష్కృతులను, లుముంబా యువజనదళాలను, నిరాయుధం చేయడం చాలా కష్టం కాగలదని, అడవులలో వారు దాచుకున్న ఆయుధాలను, మందుగుండులను, నేతికి స్వాధీన పరచుకోవడంకూడా చాలా చిక్కనని సూచించారు.

జనాభా లెక్కల సేకరణకు జబల్‌పూర్‌లో ఆటంకం

తిరిగి కర్ఫ్యూ ఉత్తర్వు అమలు

జబల్‌పూర్, ఫిబ్రవరి 10: నేడు భారతదేశ మంతటా ప్రారంభింపబడనున్న జనాభా లెక్కల సేకరణ, కొట్లాటలు, కర్ఫ్యూ విధింపు మూలానజబల్‌పూర్ లో వాయిదాచేయబడింది.

నేటి వుదయం అరింటితో అంతమైన 36 గం॥ కర్ఫ్యూను తిరిగి ఉదయం 10 నుంచి, రేపటి వుదయం 6 గం॥ వరకు, కొట్లాటలు జరుగుతున్న జబల్ పూర్ పరిసర ప్రాంతాలలో విధించారు. నేటి మధ్యాహ్నం 8 నుంచి 5 వరకు, ఫలులు అవసర వస్తువులు కొనుక్కోవటానికి వీలుకలుగజేస్తూ కర్ఫ్యూ తొలగిస్తారు.

హనుమాన్ తాల్ సర్కిల్సులో మరో శవం దొరకటంతో గత 8 రోజులలో కొట్లాటలలో మరణించిన వారి సంఖ్య 18 కి పెరిగింది. కొట్లాటలు ప్రారంభిమైన శనివారం నుంచి మొత్తం యిప్పటికి 20 మంది అహుతయ్యారు.

నిన్నరాత్రి రెండుచోట్ల కొట్లాటలు జరిగినట్లు తెలియవచ్చింది కాని కర్ఫ్యూను కఠినంగా అమలులోకి తేవడంలో పరిస్థితి చాలవరకు చక్కబడింది.

నరసింగపూర్, సాగర్ తదితర పరిసర ప్రాంతాలలో కొట్లాటలు జరుగుతున్నవార్త తెలియగానే, అదనపు పోలీసుదళాలు ఆ ప్రాంతాలకు త్వరితంగా పంపబడ్డారు. నేటి వుదయానికి పరిస్థితి అదుపులో వున్నట్లు తెలియవచ్చింది.

మూడు రోజులుగా జబల్‌పూర్ లో ఎంతో చలిగా వున్నప్పటికీ, అనేక మంది అవసర వస్తువులు కొనుక్కోవటానికి వూపిరిపీలపకుండా తిరుగుతున్నారు.

నేటి వుదయం ఏడింటికల్లా బజారు మూసివేయబడ్డది. విద్యాలయాలు మూసివేశారు. వాణిజ్య సంస్థలు, కార్యాలయాలకు బహుముంది హాజరగ్యారు. వీధులనిండా మురికిపోయిన చెత్తా చెదారాలతోనగరంమురికిగా నిర్మానుష్యంగా కనపడుతోంది.

ప్రదేశ్ ఎన్నికల సంఘం సభ్యత్వం

తెలంగాణా హరిజన సమితి కోరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం తాలూకా ప్రదేశ్ ఎన్నికల సంఘంలో ఒక హరిజన సభ్యుని నియమించాలని తెలంగాణా హరిజన సమితి (హైదరాబాద్) 4 వ తేదీన శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో కోరారు.

మరొక తీర్మానము ద్వారా జంట నగరాల్లోని బస్తీ కాంగ్రెసు సంఘాలకు హరిజన సభ్యుని నియమించాలని తెలంగాణా హరిజన సమితి కార్యదర్శిని హెచ్చరిస్తూ ఒక లేఖ వ్రాశారు.

రాజభవనం వార్తలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: జీవన్ ఆస్పత్రి తాలూకు శ్రీ ధర్మవీర్ బిగ్, డాక్టరు బోన్‌రాజ్ రాజభవనములో మకాంకు వచ్చారు.

బికనీరు స్టేటుబ్యాంకు తాలూకు శ్రీ బల్వంత్ సింగ్ గవర్నరును కలుసుకున్నారు.

గవర్నరు 22 వ అఖిలభారత క్షేత్ర వైద్య మహాసభను జూబ్లీ హాల్లో ప్రారంభించారు.

సాయంత్రం ఈ మహాసభ ప్రతినిధులకు గవర్నరు అల్పాహార విందు చేశారు.

రాత్రి సిక్కిం మహారాజా వెళ్ళిపోయాడు.

ఉత్తరప్రదేశ్ వ్యవహారాలు

పంత్ - నెహ్రూ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: నేడు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, ఆంతరంగికమంత్రి పండిట్ పంత్‌తో సంభాషణలు జరిపారు. వుత్తరప్రదేశ్ కాంగ్రెసు పక్షంలో చెలరేగిన కల్లోలం గూర్చి వారు బహుశా చర్చించివుంటారని తెలుస్తున్నది. (మాజీ మంత్రి వర్గం గవర్నర్ ప్రసంగోపన్యాసాన్ని బహిష్కరించారు.)

తిర్వాతి వుత్తరప్రదేశ్ పరిస్థితిగూర్చి కాంగ్రెసు అధ్యక్షుడు, శ్రీ ఎన్. సంజీవ రెడ్డి, శ్రీ నెహ్రూతో, పండిట్ పంత్‌తో వేర్వేరుగా సమావేశమయ్యారు.

రాష్ట్రగవర్నర్ శ్రీ బి. రామకృష్ణారావు నేటి సాయంకాలం ఢిల్లీ వచ్చి, రాష్ట్రపతితోనూ, ఆంతరంగిక మంత్రితోనూ యు. పి. వ్యవహారం గూర్చి ప్రాథమిక చర్చలు జరిపారు.

ముఖ్యమంత్రి, శ్రీ సి. బి. గుప్తా, మాజీ ముఖ్యమంత్రి, డా॥ సంపూర్ణానంద్ లను సమావేశపరచి వివరంగా చర్చలు జరిపించాక, ఫిబ్రవరి 18 న జరుగనున్న సమావేశంలో కాంగ్రెసు కార్యనిర్వాహక సమితి ఈ వ్యవహారం పరిశీలిస్తుంది. మాజీ మంత్రివర్గ చర్య గూర్చి రెండుపక్షాలను విచారిస్తేగాని ఎటువంటి చర్య తీసుకోబడదని హైకమాండ్ వెల్లడిచేసింది. ఎటువంటి చర్య తీసుకున్నప్పటికీ, రెండుపక్షాలకు రాజీకుదర్చటమే హైకమాండ్ ప్రధాన ఆశయమని విశ్వసనీయ వరాలద్వారా వెల్లడి అయ్యింది.

ఎన్నికచెలదని రిట్ దరఖాస్తు

అలహాబాదు, ఫిబ్రవరి 9: ముఖ్యమంత్రిగా శ్రీ గుప్తా ఎన్నిక చెల్లదంటూ ఒక రిట్ పిటిషన్‌ను నేడు శ్రీ హరచరణ్ వర్మ అనే హోటల్ యజమాని హైకోర్టులో దాఖలు చేశాడు. న్యాయమూర్తి శ్రీ ఘన్ ఇతనిని చాలా ప్రశ్నలు వేశారు.

శాసనాలు పరిశీలించాలంటూ ఆయన జవాబిచ్చాడు. అందువల్ల దరఖాస్తుపై వాదనలను 14 వ తేదీన కూడా వినాలని న్యాయమూర్తి నిర్ణయించారు.

ఈ హరచరణ్ వర్మ ఢిల్లీలోనూ, అరడజను సార్లు జాతీయోద్యమంలో అరెస్టయాడు. చాలా పేరుపొందిన కాంగ్రెసు వాది.

సోవియట్ విమానం చాల తప్పులు చేసింది

కాల్పుల సంఘటనపై ఫ్రెంచి అధికారుల ప్రత్యారోపణలు

పారిస్, ఫిబ్రవరి 10: నిన్న ఫ్రెంచి యుద్ధ విమానాలచే మెడిటరేనియన్ సముద్రప్రాంతంలో అటకాయించబడిన సోవియట్ అధ్యక్షుని విమానంతన దారి వదలి ప్రమాదప్రాంతంపై విహరించిందని అల్జీర్స్ నుండి నేడు ఒక ఫ్రెంచి అధికారి ప్రకటన వెలువడింది.

ఈ ఆరోపణను మొరాకోలోని రాబెట్‌లో ఉన్న రష్యన్ రాయబార కార్యాలయం ఖండించింది. గినియా ఫెలో సోవియట్ అధ్యక్షుడు ప్రస్తుతం రాబెట్‌లో ఉన్నారు.

నిన్నటి సంఘటననుగురించి ఫ్రాన్సు వారి కథనం కేవలం నిరాధారమైన అభూతకల్పన అని సోవియట్ విమాన చోదకుడు అన్నట్లు సోవియట్ రాయబార కార్యాలయం ప్రకటన తెలియచేసింది.

అల్జీయర్స్‌కు ఉత్తరాన జరిగిన ఈ శోచనీయ సంఘటనను గురించి విచారణ జరుపుతూ ఉన్నట్లు ఫ్రాన్సు విదేశాంగ శాఖ ప్రకటించింది.

ఈ సంఘటన సందర్భంగా సోవియట్ రష్యా పంపిన నిరసనను ప్రస్తుతం పారిస్ పరిశీలిస్తూ ఉంది.

నిన్న జరిగిన విమాన సంఘటనపై ఫ్రాన్సు సైనికాధికారులు జరిపిన విచారణలో సోవియట్ విమానం చాలఅక్రమాలు చేసిందని అపవ్యయంగా వ్యవహరించిందనీ వెల్లడి అయింది. ఈ విమానం ముందు తాను ఏ దారిన ప్రయాణం చేస్తుందని ప్రకటితమైందో ఆ దారిని విడిచిపెట్టి ఆ దారికి దక్షిణంగా ప్రయాణం చేయటం ప్రారంభించిందని అల్జీర్స్‌లోని ఫ్రెంచి సమాచార కార్యాలయం నేడు ప్రకటించింది.

అల్జీయర్స్‌కు ఉత్తరాన మధ్యధరా సముద్రప్రాంతంపై విహరిస్తున్న సోవియట్ విమానంపైన ఫ్రెంచి యుద్ధ విమానం హెచ్చరిక కాల్పులు చేసింది. ఈ సంఘటనపై రష్యా ప్రభుత్వం ఫ్రాన్సుకు గత రాత్రి తన తీవ్ర నిరసనను తెలియచేసింది. సోవియట్ అధికారులు తమ 'ఇల్యూషియన్-18' విమాన ప్రయాణమార్గాన్ని ఫ్రెంచి అధికారులకు సమర్పించే సందర్భంలో ఆ విమానంలో ప్రయాణం చేయనున్న వారి పేరుదాను వివరించలేదని ఫ్రాన్సు అధికారులు తమ ప్రకటనలో వెల్లడించారు.

రష్యనులు తమ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్‌నేవ్ ప్రయాణం చేస్తున్నాడంటున్న విమానంపై ఫ్రెంచి జెట్ విమానాలు హెచ్చరిక కాల్పులు జరిపిన మాట నిజమేనని గత రాత్రి ఒక ఫ్రాన్సు ప్రతినిధి ఇక్కడ ధృవీకరించారు.

అల్జీయర్స్‌కు ఉత్తరాన ఫ్రెంచి వారికి బాధ్యతగల ప్రదేశంలో రష్యన్ విమానం ప్రయాణం చేస్తున్న విషయాన్ని నిన్న రాడార్ పై కనుక్కోవటం జరిగిందని ఫ్రాన్సు ప్రతినిధి శ్రీ ఎం, జాక్వెస్ కూప్ డి ఫెజాక్ వెల్లడించారు.

సోవియట్ విమానపు అంతర్జాతీయ ప్రయాణపథకం ఫ్రెంచి అధికారులకు జేరవందన మూడు ఫ్రెంచి జెట్ విమానాలు వెంటనే బయలుదేరి రష్యన్ విమానంపై హెచ్చరిక కాల్పులు జరిపాయని ఆయన అన్నారు.

సోవియట్ విమానం, ఇలాంటి సందర్భాలలో ఉపయోగించవలసిన అంతర్జాతీయ రేడియో ప్రసారమార్గంద్వారా సంకేతాలను పంపకుండా ఉత్తరం వైపుకు మళ్ళి ఫ్రెంచిప్రాంతాన్ని దాటిపోయిందనీ, ఫ్రెంచి జెట్ విమానాలు రష్యన్ విమానాన్ని వెంబడించలేదనీ ఆయన వివరించారు.

గతరాత్రి మాస్కోలోని ఫ్రాన్సు రాయబారికి సోవియట్ రష్యా ఈ సంఘటన సందర్భంగా అందచేసిన నిరసన పత్రాన్ని పురస్కరించుకొని ఫ్రాన్సు సాయుధ దళాల మంత్రిత్వశాఖ ఈ సంఘటన సంపూర్ణ వివరాలు గల నివేదికను పంపమని అల్జీరిస్‌లోని కేంద్ర కార్యాలయాన్ని కోరింది.

సోవియట్ అధ్యక్షుడు శ్రీ బ్రెజ్‌నేవ్‌ను తదితరులను మొరాకోకు తీసుకొని వెళ్ళిన్న రష్యన్ పౌర విమానం నిన్న మధ్యాహ్నం అంతర్జాతీయజలాలపై ప్రయాణం చేస్తూఉండగా రెండు ఇంజన్లు గల ఫ్రెంచి జెట్ విమానం హఠాత్తుగా ప్రమాదకరమైనంత దూరంలో మూడుసార్లు సమీపించి కాల్పులు జరిపిందని, ఇలాంటి సంఘటన అపూర్వమనీ సోవియట్ రష్యా తన నిరసనలో తెలియచేసినట్లు టాస్ వార్తాసంస్థ వెల్లడించింది. సోవియట్ విమానం 27,000 అడుగుల ఎత్తున విహరిస్తుండగా ఈ సంఘటన జరిగిందని ఈ నిరసనలో తెలియజేయబడింది.

మొరాకో విభ్రాంతి

రాబట్, ఫిబ్రవరి 10: ఫ్రెంచి యుద్ధ విమానం ఎట్టి సంప్రదాయాలను పాటించకుండా మొరాకో అతిథులపై (రష్యా అధ్యక్షుడు, ఆయన పరివారము) దాడి జరపడం మొరాకోకు దిగ్భ్రాంతి కలిగించిందని మొరాకో సమాచారశాఖ మంత్రి శ్రీ మహమ్మద్ అలౌవి ప్రకటించారు.

ఫ్రెంచి యుద్ధవిమానాలు సోవియట్ విమానంపై హెచ్చరిక కాల్పులు జరిపాయని ఇప్పుడు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

1956 లో అల్జీరియా విప్లవకారుల ప్రతినిధి శ్రీ బెన్ బెల్లావిమానాన్ని కూడా ఫ్రెంచి అధికారులు ఈ విధంగానే అడ్డగించారని, నాటి, నేటి సంఘటనలు అల్జీరియా యుద్ధానికి ముడివడివున్నవని శ్రీ అలౌవి అన్నారు.

అల్జీరియాయుద్ధం ప్రపంచ సంగ్రామానికి దారితీసే ప్రమాదం ఎప్పుడైనా కలదుకాబట్టి అల్జీరియాలో హోనువెంటనే నిలిపేటట్టు చెయ్యడం అత్యవసరమనికూడా ఆయన అన్నారు.

శ్రీ బ్రెజ్నేవ్ కాని ఆయన వెంట వచ్చిన సోవియట్ మంత్రులుకాని విమాన సంఘటనపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

సోవియట్ అధ్యక్షుడు విమానం ప్రధాన చోదకునితో ఫ్రెంచి విమానం ప్రధాన చోదకునితో వైర్‌లెస్ ద్వారా సంభాషించడానికి ప్రయత్నించాడు కాని ఫ్రెంచి చోదకుడు బదులు యివ్వలేదని బ్రెజ్నేవ్ తోపాటు వచ్చిన మొరాకో రాయబారి తెల్పాడు.

ఆల్జీర్స్ ప్రకటన

అల్జీర్స్‌లో ప్రభుత్వ సమాచార శాఖాధికారి శ్రీ జాక్ క్వెస్ కూడి నిన్న ఒక ప్రకటనచేస్తూ అల్జీర్స్‌కు ఉత్తరంగా సోవియట్ ఇత్యాషిన్ విమానాన్ని చూడగానే ఫ్రెంచి జెట్ విమానాలు హెచ్చరిక కాల్పులు జరిపినట్లు తెలియజేశారు.

కాల్పులమాట నిజమేనని ఫ్రెంచి ప్రతినిధి ప్రకటన

అల్జీర్స్, ఫిబ్రవరి 10: రష్యా అధ్యక్షుడు శ్రీ బ్రెజ్నేవ్ ప్రయాణం చేస్తున్న విమానంపై హెచ్చరికగా కాల్పులు జరిపినమాట నిజమేనని ఒక ఫ్రెంచి అధికారప్రతినిధి నిన్న ఇక్కడ ప్రకటించాడు. ఆ విమానం ఫ్రెంచి ఆధిపత్యప్రాంతంపై వచ్చిందన్నారు.

బస్తర్ మహారాజాను రాష్ట్రం నుండి బహిష్కరించలేదు

విధానసభలో ఆంతరంగికశాఖ ఉపమంత్రి ప్రకటన

భోపాల్, ఫిబ్రవరి 10: బస్తర్ మహారాజాను మధ్యప్రదేశ్ నుండి బహిష్కరిస్తూ గాని, ఆయన అరెస్టుకు గాని రాష్ట్రప్రభుత్వము వుత్తర్వు చేయలేదని ఆంతరంగికశాఖ ఉపమంత్రి శ్రీ యన్ ఆర్. దీక్షిత్ ఇవాళ విధాన సభకు తెలియజేశారు.

కొంతకాలంపాటు జిల్లా వదలి వెళ్ళవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ కిట్టూ మహారాజాకు సలహా ఇచ్చిన కారణాలను వెల్లడించడం ప్రజలకు శ్రేయస్సుదృష్ట్యా మంచిది గాదని అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ దీక్షిత్ చెప్పారు.

మహారాజా ఆక్షేపణకరమైన చర్యలను ఎంతకాలం సహించవలసి వుంటుందని శ్రీ ఉమ్రావ్ సింగ్ (కాంగ్రెసు) అడిగారు.

ఈ వ్యవహారం అంతా భారతి ప్రభుత్వమువారి పరిశీలనలో వుందని, రాష్ట్ర ప్రభుత్వము కూడా గమనిస్తూనే వున్నారని ముఖ్య మంత్రి శ్రీ కిట్టూ తెలియజేశారు. బస్తర్‌లో శాంతి భద్రతలను కాపాడాలనే ఆదుర్దాతో జిల్లాను విడిచి వెళ్ళవలసిందిగా మహారాజాకు సలహా ఇవ్వటం జరిగిందని అన్నారు.

ఆదివాసులలో అశాంతి, అసంతృప్తి ఏమీ లేదని జిల్లా ఇప్పుడు పూర్తిగా ప్రశాంతముగా వుందనీ మంత్రి శ్రీ దీక్షిత్ చెప్పారు.

అంతకు ముందు ఒక ప్రశ్నకు లిఖితపూర్వకముగా సమాధానము ఇస్తూ గత డిశెంబరు రెండవ వారంలో మహారాజా ఆక్షేపణకరముగా పత్రికా ప్రకటన చేశారనీ రాచరికము పునరుద్ధరణపాంథ, ప్రజాస్వామ్య వ్యతిరేకత అందులో గోచరిస్తున్నాయనీ, ఆ ప్రకటనలో వారు ప్రజాస్వామ్యమును విమర్శించారని ముఖ్య మంత్రి శ్రీ కిట్టూ తెలియజేశారు.

మహారాజా తన సలహాను ఖాతిర్ చేయలేదని ఆ విషయం పరిశీలనలో వుందని డాక్టరు కిట్టూ చెప్పారు. ఆయనపై ప్రభుత్వము ఇంకా ఎల్లాంటి చర్య తీసుకోలేదని అన్నారు.

కార్పొరేషన్ స్పెషల్ కమిటీలు

అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10: గత సంవత్సరం అక్టోబరులో ఏర్పడిన హైదరాబాద్ కార్పొరేషన్ స్పెషల్ కమిటీలు పనిచేయటంప్రారంభించాయి. ఈ క్రిందివారు ఏకగ్రీవముగా ఎన్నికైనారు:

వర్క్సు కమిటీ: అధ్యక్షుడు: శ్రీ సంజత్ సింగ్, ఉపాధ్యక్షుడు: శ్రీ జె.వి. పేంటయ్య.

అక్రైయి సంఘం: అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. అబ్బయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ పి.కె.శెం.

విద్య, ప్రచార సంఘం: అధ్యక్షుడు: శ్రీ శంకర్ సింగ్ వర్మ, ఉపాధ్యక్షురాలు: శ్రీమతి ఆశాదేవి.

ఉద్యోగులు — ఉద్యోగాలు

('ఆంధ్రపత్రిక ప్రతినిధి')

హైదరాబాద్, ఫిబ్రవరి 10: శ్రీ జె. బాపురెడ్డిని విశాఖపట్నం జిల్లాలో తృతీయ మాజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ ఐ.సోమశేఖరను పనుగ శ్రీకాకుళం సెషన్సు డివిజన్ లో అసిస్టెంటు సెషన్సు జడ్జీగా నియమించారు.

శ్రీ వి. శ్రీనివాసరావును గుడివాడ నుండి రాజమండ్రి సబ్-డివిజన్‌కు ప్రొబేషనరీ అసిస్టెంటు సూపరింటెండెంటుగా నియమించారు.

ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్

మచిలిపట్నం, ఫిబ్రవరి 10: ఆంధ్రాబ్యాంకు లిమిటెడ్‌కు 1960 సంవత్సరానికి సిబ్బందికి ఒక నెల బోనసు క్రింద ఇచ్చిన మొత్తంపోగా అవసరమైన కేటాయింపులకు లోబడి నికరలాభము రు 12,00,759 లు వచ్చింది. 1959 లో నికరలాభం రు 96869 లు.

హైదరాబాద్ వార్తలు:

జనాభా లెక్కలుతీసే ఉద్యోగులు ఉపాధ్యాయులకు సౌకర్యాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10:— జనాభా లెక్కల సేకరణ కార్యక్రమం జయప్రదం అయ్యేనిమిత్తము సెన్సస్ సూపరింటెండెంటు సూచన ననుసరించి విద్యాశాఖ డైరెక్టరు ఉపాధ్యాయులకు కొన్ని సౌకర్యాలు కల్పించారు.

జనాభా లెక్కల సేకరణ పనికి నియుక్తులైన ఉపాధ్యాయులు, విద్యాశాఖ ఉద్యోగులు 1961 మార్చి 1 నుండి 5 వరకు పాఠశాలలో మామూలు పనులను చేయనవసరం లేదు. ఫిబ్రవరి 11, 18, 25, మార్చి 4 లేదీ శనివారాలలో పాఠశాలలను మూసివేస్తారు. తెలంగాణాలో పాఠశాలలు ఉదయం 11 నుంచి 4 వరకు ఆంధ్రలో 8 నుంచి 1 గంటవరకు ఫిబ్రవరి 10 నుండి మార్చి 5 వరకు పనిచేస్తాయి.

జనాభా లెక్కల సేకరణపని చేయవలసిన ప్రభుత్వోద్యోగులు ఫిబ్రవరి 10 నుండి 28, మార్చి 2 నుండి 5 వరకు ఒంటిగంటకు ఆఫీసుకు రావచ్చని ప్రకటించారు. మార్చి 1 సెలవు దినముగా ప్రకటించారు. పాఠశాలలు ఇవ్వాళ్టి నుండి ఉదయం 11 నుంచి సాయంత్రము 4 వరకు పనిచేస్తున్నాయి.

* * *

జనరల్ కె. యం. కరియప్ప 28 వ తేదీన హైదరాబాద్ వచ్చి మాజీ సైనికుల సమావేశములో ఉపన్యసిస్తారు.

* * *

టాగూరు శతవార్షికోత్సవ కార్యక్రమ సమన్వయ ప్రత్యేకోద్యోగి శ్రీ ఆవంట జానికిరాం 12 వ తేదీ నుండి జిల్లాల్లో పర్యటనకు బయలుదేరుతున్నారు. వీరు మదనపల్లి, చిత్తూరు, కడప, ఒంగోలు, చీరాల, బాపట్ల, తెనాలి, విజయవాడ వెళ్ళి జిల్లా సంఘాలకు కార్యక్రమం ఏర్పాట్లకు సహాయంచేస్తారు.

* * *

మైసూరు, ఆంధ్రప్రదేశ్ హరిజన, గిరిజన అసిస్టెంటు కమిషనర్ కార్యాలయమును విశాఖపట్నంనుండి హైదరాబాద్ లో రెడ్‌హిల్సుకు మార్చారు.

* * *

ప్రణాళికల మంత్రి శ్రీ రంగారెడ్డి 15 వ తేదీ రాత్రి 9-50 లకు ఆకాశవాణినుండి రాష్ట్రంలో పరిశ్రమల భవిష్యత్ గూర్చి ప్రసంగిస్తారు.

* * *

మేయర్ పీడ్ ప్రకాశ్ దుసాజ్ 14 వ తేదీన పూనా వెళ్ళి అక్కడ పూనా కార్పొరేషన్ సంస్థాపన వార్షికోత్సవానికి అధ్యక్షతవహిస్తారు.

కేరళలో రోజుకు వెయ్యి మంది పిల్లలు జననం

త్రివేంద్రం, ఫిబ్రవరి 10: కేరళలో రోజుకు వెయ్యి మంది పిల్లలు పుట్టుతున్నారు. ప్రతి సంవత్సరం కేరళ జనాభా 3½ లక్షల చొప్పున పెరుగుతోంది.

ప్రస్తుతము రాష్ట్రంలో నిరుద్యోగులు పది లక్షలు వుంటారని అంచనా వేశారు.

పదేళ్ళలో ఈ పది లక్షల మందికి వుద్యోగము చూపించి నా ప్రస్తుతపు జనాభా పెరుగుదల ధోరణినిబట్టి ఇంకా 35 లక్షల మందికి ఉద్యోగము చూపించవలసి వుంటుందని ఉద్యోగ సాధక డైరెక్టరు నివేదిక ద్వారా తెలుస్తోంది.

ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యం అభిప్రాయం

మధుర, ఫిబ్రవరి 10: వచ్చే ఎన్నికల్లో ఒకవేళ ఎన్నిక వప్పందాలవల్ల మెజారిటీ వచ్చినా రాష్ట్రంలో ప్రతిపక్షాలుగా వుంటున్న కమ్యూనిస్టు, స్వతంత్ర, ద్రవిడమున్నేట్ర కజగం సుస్థిరమైన ప్రభుత్వము నిర్వాటు చేయగల్గటం అనుమానాస్పదమేనని ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇవాళ ఇక్కడ ఒక బహిరంగ సభలో చెప్పారు.

ఇందుకు ప్రస్తుతము పురపాలక సంఘాలలో నిర్వహణ ఐక్య సంఘటనలు గూర్చి ఉదహరించి ఇతర పార్టీలపై మెజారిటీ నిలుపుకోనేందుకుగాను ఆధారపడి వుండటంవలన ప్రజలకు చేసిన వాగ్దానాలను అనేకం అమలుజరుపలేకుండా వున్నట్టు ద్రవిడమున్నేట్ర కజగం నాయకులు బహిరంగంగానే అంగీకరిస్తున్నారని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఈ పరిస్థితులలో రాష్ట్రస్థాయిలో ప్రతిపక్షాల కలయిక సుస్థిరమైనదిగా వుండకపోవచ్చని చెప్పి అది రాష్ట్ర అభివృద్ధికి దోహదకారిగాకూడా వుండజాలదన్నారు.

ప్రతిపక్షాల కలయిక

ఆర్థికమంత్రి సుబ్రహ్మణ్యం అభిప్రాయం

మధుర, ఫిబ్రవరి 10: వచ్చే ఎన్నికల్లో ఒకవేళ ఎన్నిక వప్పందాలవల్ల మెజారిటీ వచ్చినా రాష్ట్రంలో ప్రతిపక్షాలుగా వుంటున్న కమ్యూనిస్టు, స్వతంత్ర, ద్రవిడమున్నేట్ర కజగం సుస్థిరమైన ప్రభుత్వము నిర్వాటు చేయగల్గటం అనుమానాస్పదమేనని ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఇవాళ ఇక్కడ ఒక బహిరంగ సభలో చెప్పారు.

ఇందుకు ప్రస్తుతము పురపాలక సంఘాలలో నిర్వహణ ఐక్య సంఘటనలు గూర్చి ఉదహరించి ఇతర పార్టీలపై మెజారిటీ నిలుపుకోనేందుకుగాను ఆధారపడి వుండటంవలన ప్రజలకు చేసిన వాగ్దానాలను అనేకం అమలుజరుపలేకుండా వున్నట్టు ద్రవిడమున్నేట్ర కజగం నాయకులు బహిరంగంగానే అంగీకరిస్తున్నారని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

ఈ పరిస్థితులలో రాష్ట్రస్థాయిలో ప్రతిపక్షాల కలయిక సుస్థిరమైనదిగా వుండకపోవచ్చని చెప్పి అది రాష్ట్ర అభివృద్ధికి దోహదకారిగాకూడా వుండజాలదన్నారు.

త్రైపక్షసంఘంగా బోనసు మండలి విస్తరింపు

అభిప్రాయాలు తెలుపుటకు యజమానులకు 6 వారాలు గడువు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10: బోనస్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ యం. ఆర్. మెహర్ ను మార్చించలేకపోయినప్పటికీ యజమానులు బోనసు కమిషన్‌ను త్రైపక్ష సంఘముగా విస్తృతముచేసే విషయంలో అభిప్రాయాలు తెలుపుకొనుటకు ఆరు వారాలు వ్యవధిని సంపాదించగలిగారు.

బోనసు కమిషన్ నిర్మాణము, విచారించవలసిన అంశాలు గూర్చి యజమానుల ప్రతినిధులు, కార్మిక ప్రతినిధులు కేంద్ర కార్మిక మంత్రి శ్రీ నందాతో చర్చించారు.

మండలి అధ్యక్షుని మార్చాలని యజమానులు చేసిన వాదమును కేంద్ర మంత్రి నిరాకరించార

హైదరాబాద్, మచిలీపట్టణం, ఏలూరు, రాజమండ్రి, తణుకు, కాకినాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, బెంగుళూరు, మదనపల్లి, కిలుపు పనుదరించిరాక !

మద్రాసు, బెంగుళూరు ప్రోగ్రాములలోని స్వల్ప మార్పులను గమనించండి.

మీ జబ్బులకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతితో సంప్రదించండి.

1. హైదరాబాదు: 10వ తేదీ (ఉ॥ 10 నుండి 1; సా॥ 4 నుండి 7) తాజీ మహల్ హోటల్, కింగ్ కోఠీ రోడ్, ఫోన్ 5591.

2. మచిలీపట్టణం: ప్రతి నెల 11 వ తేదీ (ఉ॥ 9-00 నుండి మ॥ 12-30) ఇంద్ర భవన్ హోటల్. ఫోన్: 16.

3. ఏలూరు: ప్రతి నెల 11 వ తేదీ (సా॥ 3-00 నుండి 6 గం॥ వరకు) వసంత్ మహల్ లాడ్జి, ఫోన్: 90-ఏ.

4. రాజమండ్రి: ప్రతి నెల 12 (ఉ॥ 7-30 నుండి సా॥ 3-00 వరకు) శాంతి నివాస్. ఫోన్: 22-A.

5. బెజవాడ: ప్రతి నెల 13-వ తేదీ (ఉ॥ 7-30 నుండి మ॥ 3 గంటల వరకు) బెల్ కం హోటల్, సుమతి బిల్డింగ్స్, గాంధీనగర్, ఫోన్: 286.

6. గుంటూరు: ప్రతి నెల 13 (సా॥ 4-0 నుండి 7-00 వరకు) ఉడిపి శ్రీకృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు. ఫోన్: 181.

7. నెల్లూరు: ప్రతి నెల 14-వ తేదీ (ఉ॥ 7-30— 10-30) హోటల్ అజంతా, ట్రంక్ రోడ్. ఫోన్: 100.

8. మద్రాసు: ప్రతి నెల 14 వ తేదీ సా॥ 4 నుండి 7-00) 15 వ తేదీ (ఉ॥ 7-30 నుండి 10-00) 28 వ తేదీ (సా॥ 5 నుండి 7-00) ఉడ్ లాండ్స్ హోటల్, ఎడ్వర్డు ఎలియట్స్ రోడ్, మైలాపూరు. ఫోన్: 86461

9. బెంగుళూరు: ప్రతి నెల 15-వ తేదీ (సా॥ 3—7-00) 16 తేదీ (ఉ॥ 7-30 12-30) 28వ తేదీ (ఉ॥ 7-30 నుండి 12-30) మద్రాసు ఉడ్ లాండ్స్ హోటల్, కెం. రోడ్ సంపంగిటాంక్ రోడ్. ఫోన్: 2161.

10. మదనపల్లి: ప్రతి నెల 19 వ తేదీ (ఉ॥ 10 నుండి 12-30 గంటలవరకు) అశోక్ హోటల్.

వేళలు తప్పకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు. క్రింది వ్యాధులకు వీరి నిలయమైన వైద్యశాలలో పొందుటకు పై వేళలను గమనింపుడు. మూలశంఖ, గుండె జబ్బు, మతిభ్రమ, అతిర్ల వ్యాధులు, శ్వేతకుష్ఠు, నరముల బలహీనత, పోదకాలు, భగంధరం, ఉబ్బసం మూర్ఛ, అతిమూత్రం, వాతరోగము, రక్తదోషాలు. మరియు యితర ప్రమాదకరమైన వ్యాధుల కన్నింటికి చూడండి.

Navratna Kalpa Pharmacy.
Jullundur City, (India)

ధాన్యాలమీద బ్యాంకు అప్పుల పరిమితి హెచ్చింపు

ఆంధ్రప్రదేశ్‌కు మినహాయింపు

బొంబాయి, ఫిబ్రవరి 9: దేశంలో ఆహారధాన్యాల సప్లయి, ధరలస్థితి మెరుగుపడిన ఫలితంగా రిజర్వు బ్యాంకివారు, ఇదివరలో ఆహారధాన్యాల నిల్వలమీద బ్యాంకులు ఇచ్చే అడ్వాన్సు మొత్తాల నిబంధనను ఇప్పుడు సడలించారు. అన్నిరకాల ఆహారధాన్యాల కిమ్మతుమీద ఇచ్చే అడ్వాన్సుల నిష్పత్తిని (మార్జిన్‌ను), ఆంధ్రప్రదేశ్ మినహా మిగిలిన అన్నిరాష్ట్రాలలోను అడ్వాన్సులుగా యిచ్చే మొత్తాల గరిష్ఠ పరిమితిని మార్చుచేశారు.

ఈమార్పు వివరాలు ఇవి:— అన్నిరకాల ఆహార ధాన్యాలమీద అడ్వాన్సుగా యిచ్చే మొత్తానికి మార్జిన్ ఇదివరలో నూటికి 40 గా వుండాలన్నారు. దాని నిప్పుడు నూటికి 35 గా మార్చుచేశారు. (2) ఆంధ్రప్రదేశ్ మినహా మిగిలిన రాష్ట్రాలలో పప్పు, బియ్యం మీద అడ్వాన్సులు ఇవ్వడానికి పరిమితిని 1960 లో అనుమతించినవానిమీద నూటికి 110 వంతులు పెంపుదల.

వానిని వివరిస్తూ నేడుజరిగినపత్రికా ప్రకటనలో షెడ్యూల్ బ్యాంకులకు రిజర్వుబ్యాంకి జారీచేసిన ఆ దేశాలలోని కింది వానిని కూడా ఉదాహరించారు.

మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ లతో కొత్తఆహారమండలం నిర్మాణంవల్ల, పప్పు, బియ్యం మీద అడ్వాన్సుగా ఇచ్చే మొత్తానికి గరిష్ఠ హద్దును మధ్యప్రదేశ్‌కు నిరాయించవలసిన అవసరం లేదని భావించారు. కనక నేరాష్ట్రాలని రెండు తరగతులుగా (1) ఆంధ్రప్రదేశ్ (2) ఇతర రాష్ట్రాలు అని విభజించారు.

ఈ విధానం అమలులో మరింతగా సౌలభ్యానికిగాను ఆహార ధాన్యాల మీద అడ్వాన్సుగా యిచ్చే మొత్తాల పరిమితిని ఇప్పటివలె ప్రతి క్యాలెండరు నెలకుగాను 1961 మార్చి నుంచి ప్రతి రెండు నెలలకు నిర్ణయించదలచారు.

ఇందులో గోధుమలమీద రోలరు పిండిమరలకు ఇచ్చే అడ్వాన్సులుకూడా గరిష్ఠ పరిమితులలో చేరి వున్నంతవరకు ఎలాంటి మినహాయింపు వుండదు కాని నిల్వగోధుమల కిమ్మతుకు-అడ్వాన్సుగా ఇచ్చే మొత్తానికి మధ్య వుండవలసిన నిష్పత్తి నిబంధనమాత్రం వర్తించగల దన్నారు.

దేశం మొత్తంమీద ఆహారధాన్యాల సప్లయి గత ఏడాదికంటే మెరుగుగా వుండగలదనికూడా షెడ్యూల్ బ్యాంకులకు పంపిన ఆదేశాలలో రిజర్వుబ్యాంకివారు వివరించారు. ధరల పరిస్థితి కూడా మెరుగుపడినదన్నారు. ఆహారధాన్యాల అఖిల భారతసూచి 1960 సెప్టెంబరు చివరలో 124 గా వుంటే, డిశంబరు ఆఖరుకు 115 వరకు తగ్గింది. అలాగే బియ్యపు సూచికూడా 1960 ఆగస్టులోని 15 నుంచి 1960 డిశంబరులో 99 కి తగ్గింది. 1960 డిశంబరు ఆఖరుకు ఈ రెండు సూచీలూ గత ఏడాది స్థాయికంటె తక్కువగా వున్నాయి.

నూనెగింజలు వేరుసెనగ

వేరుసెనగ, పత్తిగింజలు మినహా మిగిలిన నూనెగింజల ధరలలో నిలకడ కానవచ్చినందున వీనిని నిల్వలమీద బ్యాంకులు ఇచ్చే అడ్వాన్సుల నిబంధనలను కూడా రిజర్వుబ్యాంకువారు సడలించారు. 1960 లో ఇప్పటి నెలలకు అనుమతించిన మేరకు ఈ నెలే డాది అడ్వాన్సులు ఇస్తారు. గరిష్ఠమొత్తాల నుదింపు నెల కొకదఫా కాక, రెండేసినెలల కొకదఫా జరుగుతుంది.

ఈ విషయమై షెడ్యూల్ బ్యాంకులకు రిజర్వు బ్యాంకివారు పంపిన ఆదేశంలో 1959 తో పోల్చి సూచినప్పుడు 1960 లో వేరుశెనగ ధరలు హెచ్చుగానే వున్నాయన్నారు. అయితే 1960-61లో వేరుసెనగ ఉత్పత్తి 1959-60 లో కంటె కొంచెం హెచ్చుగా వుంది. కాని 1958-59 తో పోల్చి నప్పుడు సుమారు అయిదు లక్షల టన్నులు తక్కువగా వుంది. కనక వేరుసెనగధరలలో స్థిరత్వం కొనసాగవచ్చునన్నారు. ఇక ఆముదపుగింజల ధరలు కూడా గత ఏడాది పాయికంటె, అంగులోను ఈ మధ్య కొన్ని నెలలుగా హెచ్చుగావుంది. కనక నే నూనెగింజల మీద బ్యాంకులు ఇచ్చే అడ్వాన్సులను అదుపు చేయడం అవసరమని భావించినట్లు దీనిలో పేర్కొంచారు.

కొత్తవిధానాన్ని కట్టదిట్టంగా అమలు పరచడంలో వేరుసెనగపప్పు, వేరుసెనగనూనె ఎగుమతిదారులకు ఇచ్చిన మినహాయింపులు, గరిష్ఠ పరిమితుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలనికూడా అన్ని బ్యాంకులను రిజర్వుబ్యాంకివారు కోరారు.

ప్రాచీన వ్రాతప్రతుల సేకరణకు సంఘం

ప్రభుత్వానికి విజ్ఞాన సంఘం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9: నేషనల్ మ్యూజియంకు కళాత్మక వస్తువులు సేకరించేందుకు కొనుగోలుసంఘంను ఏర్పాటుచేసిన విధంగానే, ప్రాచీన వ్రాతప్రతుల సేకరించుటకు ఒక కొనుగోలు సంఘంను నియమించాలని భారతప్రభుత్వానికి భారతీయ విజ్ఞానసంఘం సిఫార్సుచేసింది.

ప్రసిద్ధ చరిత్రకారుడు ఆచార్య కె. ఎ. నీలకంఠశాస్త్రి ఈ సంఘానికి నాయకత్వం వహించారు. గతవారం 'విజ్ఞానసంఘం' మద్రాసులో సమావేశమైంది.

కొనుగోలు సంఘం సేకరించిన వ్రాతప్రతులను భద్రపరచేందుకు 4 సమగ్రమైన వ్రాతప్రతుల కేంద్రాలను నెలకొల్పాలి. పాతుగు ప్రాంతాలలోని గ్రంథాలయాలు, విద్యాసంస్థలలోని వ్రాతప్రతులు చెడకుండా యీ వ్రాతప్రతుల కేంద్రాలు మారాలని కూడా 'విజ్ఞాన సంఘం' సూచించింది.

దేశంలోని ప్రాచీన వ్రాతప్రతులు సేకరించి, దాచేందుకు 'విజ్ఞాన' సంఘం చేసిన సూచనలను భారతీ ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలుస్తున్నది.

కేసరీవిద్యాసంస్థ వార్షికోత్సవం

మద్రాసు, ఫిబ్రవరి 10: కేసరీవిద్యాసంస్థ స్థాపకుని వార్షికోత్సవం 11 వ తేదీ సాయంత్రం 5-15 కు త్యాగరాయనగరులో కేసరి పాఠశాల ఆవరణలో జరుగుతుంది. మద్రాసు విద్యామంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం అధ్యక్షతన సభ జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మాత్యులుగా శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు బహుమతులు పంచుతారు.

పూనాకు గవర్నర్

శ్రీ నచార్ ప్రమాణం

పూనా, ఫిబ్రవరి 9: ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా శ్రీ నచార్ ఈనెల 13 వ ఇక్కడికి వస్తారు. పనరంలో రెండు దినాలు వుంటారు. అనంతరం వారు పదవీ ప్రమాణం చేస్తారు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మాత్యులుగా శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు బహుమతులు పంచుతారు.

టిక్-20

ఒక టాటా-ఫైజన్ ఉత్పత్తి

నల్లులను చంపును

గమనిక

విజయవాడనుంచి తిరుపతి, శ్రీశైలం బస్సు సర్వీసులు

త్వరలోనే ఆర్. టి. సి. చే ప్రారంభం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 10: విజయవాడనుండి తిరుపతి, శ్రీశైలం క్షేత్రాలకు ఆర్. టి. సి. బస్సుసర్వీస్ త్వరలోనే ప్రారంభం కాగలదని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈమార్గాలలో బస్సులు నడపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని కొద్దికాలంలో ఆర్. టి. సి. సంస్థ అమలుచేయనున్నది.

"తమిళనాడు"

శ్రీ లోహియా సమర్థన

హైదరాబాదు, ఫిబ్రవరి 9: మద్రాసు రాష్ట్రం పేరును తమిళనాడుగా మార్చాలన్న తమిళ అరసు కజగం కోరిక ఫలించడానికి లాంఛనంగా సమ్మె జరపటం తోడ్పడ కలిగితే సోషలిస్టులచేత ఆపని తాము చేయించగలమని శ్రీరామ మనోహర్ లోహియా నేడిక్కడ ఒక ప్రకటనలో తెలియజేశారు.

అనేక రాష్ట్రాలకు వాటి ప్రాంతీయ భాషలపేర్లు పెట్టినపుడు మద్రాసును ఇంకా మార్చకపోవడాన్ని శ్రీ లోహియా విమర్శించారు. ద్రవిడస్తాన్ వాదనను వ్యతిరేకిస్తూ కేవలం ఒక సాంస్కృతిక సంస్థగా వ్యవహరించే అరసు కజగంను అభినందించారు.

పతిగౌరవమే? సతికానందం?



వెండితెర నవల ద్వితీయముద్రణ అమ్మకమునకు సిద్ధముగా నున్నవి.
ప్రతులకు: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-2. వెల 75 న. పై. పోస్టేజి అదనం.

NVKR'S



డిస్ట్రిబ్యూటర్స్.. ఆంధ్ర. పరమేశ్వరి * సీడెడ. భాస్కర్. * నైజాం. సుందర్ పిక్చర్స్. * మైసూరు. విక్రమ్

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press. 6 & 7 Thambu Chetty Street, Madras-1 Editor: S. Sambhu Prasad, Phone: Madras. 2544 2 1747 & Hyderabad 5703.